


# వరద బాధితుల సహాయార్థం కలెక్టరేట్‌లో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు



### సిఎంఆర్ఎఫ్ ఖాతాకు నగదు చెల్లింపులు చేయవచ్చు
### చెక్కులు, డ్రాఫ్టులు కలెక్టరేట్‌లో డిఆర్ఓకు అందజేయాలి
### జిల్లా కలెక్టర్ ఆనంద్

**నెల్లూరు అర్బన్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** భారీ వర్షాలు, వరదలకు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్న విజయవాడలోని వరద బాధితుల కోసం ఆహార పదార్థాలు సేకరణకు నెల్లూరు కలెక్టరేట్ కాంపౌండ్‌లోని జిల్లా పౌర సరఫరాల అధికారి (డిఎస్‌వో) కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు బిస్కెట్లు, బ్రెడ్స్, పాలు, వాటర్ బాటిల్స్ తదితర ఆహార పదార్థాలను స్వచ్ఛందంగా నెల్లూరు కలెక్టరేట్‌లోని జిల్లా పౌర సరఫరాల అధికారి (డిఎస్‌వో) కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌంటర్‌లో అందజేసినట్లయితే వాటిని ప్రత్యేక వాహనం ఏర్పాటు చేసి విజయవాడ పరిసరాలలోని బాధితులకు అందజేయనున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఆహార పదార్థములు అందజేసారు. ఎఎస్‌వో అంకయ్య ఫోన్ నెంబర్ 8500040699లో సంప్రదించాలన్నారు. అలాగే నగదు అందజేయాలనుకునే వారు సిఎం రిలీఫ్ ఫండ్ ఎస్‌బిఐ ఖాతా నెంబరు 38588079208, ఐఎఫ్ఎస్‌సి: ఎస్‌బిఐఎన్0018884, సిఎం రిలీప్ ఫండ్ యూనియన్ బ్యాంకు ఖాతా నెం.110310100029039, ఐఎఫ్ఎస్‌సి : యుబిఐఎన్ 0830798 ఏపీ సెక్రటేరియట్ వెలగపూడి బ్రాంచి ఖాతాకు చెల్లించవచ్చని తెలిపారు. అలాగే చెక్కు, డ్రాఫ్ట్ రూపంలో అందజేయాలనుకునేవారు నెల్లూరు కలెక్టరేట్‌లోని డిఆర్‌ఓకు అందజేస్తే, అన్ని చెక్కులను కలిపి సిఎంఆర్ఎఫ్ ఖాతాకు జమ చేయనున్నట్లు కలెక్టర్ చెప్పారు. వరద బాధితులకు సహాయం చేయాలనుకునే వారు జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన ఆహార పదార్థాల సేకరణ కౌంటర్, సిఎంఆర్ఎఫ్ ఖాతాకు చెల్లింపులు చేసే అవకాశాలను వినియోగించుకోవాలని చెప్పారు.

# కలువాయి పోలీస్‌స్టేషన్‌లో ఖాకీల బాహా! బాహి !!

**కలువాయి సెప్టెంబర్ 4 ప్రభాతవార్త** కలువాయి పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ జేమ్స్ మద్యం మత్తులో సహచర సిబ్బంది పట్ల దురసుగా ప్రవర్తించి బుదవారం హల్‌చల్ చేశారు. తన తోటి సిబ్బంది అయిన రైటర్ రమణయ్యపై వాగ్వివాదానికి దిగి చెయ్యి చేసుకున్నాడు. జరిగిన సంఘటనను సిఐకి రైటర్ రమణయ్య తెలియజేశారు. విధులు నిర్వహించే విషయంపై ఇద్దరి మధ్య వాగ్వివాదం తారాస్థాయికి చేరగా విచారణ నిమిత్తం రాపూరు సిఐ విజయకృష్ణ కలువాయి పోలీస్‌స్టేషన్‌కి వచ్చారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ సుమన్ పట్ల హెడ్‌కానిస్టేబుల్ దురుసుగా ప్రవర్తించడాని, దుర్భాషలాడాడని సిబ్బంది ఆపేందుకు ఎంత ప్రయత్నించినా పెద్దపెద్దగా కేకలు వేస్తు దూషించాడు. కొంతసమయానికి హెడ్‌కానిస్టేబుల్ స్టేషన్ నుండి బయటకు వెళ్లిపోయాడు. సిఐ విజయకృష్ణ ఉన్నతాధికారులకు దృష్టికి తీసుకొని వెళతామన్నాడు. ఆత్మకూరు డిఎస్‌పి కలువాయి పోలీస్‌స్టేషన్ నందు జరిగిన సంఘటనపై విచారణ చేపట్టారు.

# ఒక్కరి నేత్రదానం ఇద్దరి జీవితాలకు వెలుగునిస్తుంది

### నేత్రదానంపై అవగాహన అవసరం : జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్
### జాతీయ నేత్రదాన పక్షోత్సవాల పోస్టర్లు ఆవిష్కరణ



**నెల్లూరు అర్బన్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త** ఒకరి నేత్రదానం ఇద్దరి జీవితాలకు వెలుగునిస్తుందని, ప్రతి ఒక్కరూ నేత్రదానంపై అవగాహన కలిగి అంధత్వ నివారణకు తమవంతు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం కలెక్టర్ వారి ఛాంబర్‌లో జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన జాతీయ నేత్రదాన పక్షోత్స వాల వాల్ పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో ఎంతోమంది కంటి చూపునకు దూరమై అంధకారంలో జీవిస్తున్నారని, వారికి చూపును ప్రసాదించేందుకు ప్రతి ఒక్కరూ నేత్రదానం ఆవశ్యకతను తెలుసుకోవాలన్నారు. ప్రతి సంవత్సరం మన దేశంలో సుమారు ఒక కోటి మంది మరణిస్తున్నారని వీరిలో 2 శాతం మంది నేత్రాలను దానం చేసినచో అంధత్వాన్ని నివారించవచ్చని, ప్రతి ఒక్కరూ నేత్రదానం పై విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఈ నెల 8వ తేదీ వరకు జాతీయ నేత్రదాన పక్షోత్స వాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా అంధత్వ నివారణ అధికారి డాక్టర్ శార్వాణి తెలిపారు. డిఎంఅండ్‌హెచ్ఓ పెంచలయ్య, డిసిహెచ్ఎస్ రమేష్ నాథ్, బి. శ్రీనివాసరావు, గురవయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మెడికవర్‌లో ఉచిత వైద్య పరీక్షలు



**నెల్లూరు రూరల్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త** ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయులకు శుభవార్త చెప్పింది నెల్లూరులోని మెడికవర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యం. ఈనెల 5న ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని వారికి పూర్తి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలియజేసింది. నెల రోజులు పాటు జరిగే ఈ ఉచిత వైద్య పరీక్షలను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని కోరింది. మెడికవర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సెంటర్ హెడ్ డాక్టర్ ధీరజ్ రెడ్డి, మెడికవర్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ సెంటర్ హెడ్ డాక్టర్ బిందురెడ్డి సమక్షంలో ఉచిత వైద్య పరీక్షలకు సంబంధించిన పోస్టర్‌ను నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి బుధవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించేందుకు ముందుకొచ్చిన మెడికవర్ హాస్పిటల్ యాజామాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఉపాధ్యాయులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోటంరెడ్డి తెలిపారు. అనంతరం డాక్టర్ ధీరజ్‌రెడ్డి, డాక్టర్ బింధురెడ్డి మాట్లాడుతూ ఈనెల 5వ తేదీ నుండి నెల రోజులు పాటు ఉపాధ్యాయులకు రూ.5830 రూపాయలు విలువైన 25 రకాల వైద్య పరీక్షలను పూర్తి ఉచితంగా నిర్వహించనున్నామని చెప్పారు. వైద్య పరీక్షలతో పాటు కార్డియాలజీ, గైనకాలజీ, జనరల్ ఫిజిషియన్ కన్సల్టేషన్ కూడా ఉచితంగా ఉంటుందన్నారు. కంప్లీట్ బ్లడ్ పిక్చర్ తెలిపే 18 రకాల టెస్టులు, బ్రెస్ట్ స్క్రీనింగ్, బ్లడ్ గ్రూపింగ్ టెస్టు, ఈఎస్ఆర్, బ్లడ్ షుగర్ టెస్టు, ఈసీజీ, అల్ట్రా సౌండ్ స్కానింగ్, పీఏపీ టెస్టులు ఉచితంగా చేయనున్నట్లు వారు వెల్లడించారు. స్త్రీ, పురుష ఉపాధ్యాయులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలని తెలిపారు. టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ, మెడికవర్ హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ సతీష్, పీఆర్వో చందువర్మ పాల్గొన్నారు.

# పరదాల మాటున నక్కే జగన్‌కి ప్రజల కష్టాలు తెలుస్తాయా..?



**నెల్లూరు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త- వైద్యం** పరదాల మాటున నక్కుతూ ప్రజలకు కనిపించకుండా తిరిగే జగన్‌కి వారి కష్టాలు ఎలా తెలుస్తాయని తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి సర్వేపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విమర్శించాడు. బుధవారం నగరంలోని వేదాయపాలెంలో ఉన్న ఆయన కార్యాలయంలో మీడియాతో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రాన్ని వరదలు ముంచెత్తాయి. ఎప్పుడూ ఇలాంటి డిజాస్టర్‌ని చూడలేదన్నారు. సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రులు, అధికారులు, ఉద్యోగులు రాత్రింబవళ్లు కష్టపడి పని చేస్తున్నారని అన్నారు. వరదలు సంభవించిన మరుక్షణం నుంచే సహాయక చర్యల్లో నిమగ్నమవడం గతంలో ఎప్పుడూ చేడలేదన్నారు. సీఎం చంద్రబాబునాయుడు పడవలు, జేసీబీలో తిరుగుతూ వరద బాధితులతో మాట్లాడటంతో పాటు సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. డ్రోన్ల ద్వారా ఆహారం పంపిణీ చేయడం గతంలో ఎప్పుడైనా చూశామా ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ఏనాడైనా సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల్లోకి వెళ్లాడా.. జనం మధ్యలో ఎప్పుడైనా తిరిగాడా వరదలతో లక్షలాది మంది నిరాశ్రయులయ్యారు. కోట్లాది రూపాయలు నష్టం వాటిల్లిందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి మొదట తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని ప్రజల సొత్తును లక్షల కోట్లు దోచేశారని ఎద్దేవ చేశారు. ఆ తర్వాత ప్రజల ఓట్లతో అధికారంలోకి వచ్చి లెక్కకు మించి సంపాదించాడని పేర్కొన్నారు. ఈ రోజు దేశంలో అత్యంత ధనిక రాజకీయ నాయకులుగా రూ.5 లక్షల కోట్లతో శరద్ పవార్ కుటుంబ ఉంటే రూ.3.5 లక్షల కోట్లతో మన జగనన్న రెండో స్థానంలో ఉన్నారని చెప్పారు. ఈ రెండు కుటుంబాల ఆస్తులు కలిపితే ఆదానీ, అంబాలనీల కంటే టాప్ లిస్టులో ఉన్నాయని వెల్లడించారు. జగన్‌మోహన్‌రెడ్డి రూ.43 వేల కోట్లు అక్రమంగా అర్జించాడని సీబీఐ ఎప్పుడో చార్జిషీటు ఫైల్ చేసిందన్నారు. ఈ రోజు ఆ ఆస్తుల విలువ ఎంత.. జనం సొమ్ముతో ఇంత కోటీశ్వరుడిగా అవతారమెత్తిన జగన్‌మోహన్‌రెడ్డి ఈ రోజు వారు కష్టాల్లో ఉంటే సాయం రూ.కోటితో సరిపెట్టడం దురదృష్టకరమన్నారు. దోపిడి చేసిన సొత్తులో ఒక్క శాతం మొత్తం ఇచ్చినా ప్రజల కష్టాలు కొంతమేరైనా తీరిపోతాయని సోమిరెడ్డి తెలిపారు. బుడమేరు వరదకు చంద్రబాబునాయుడు కారణమని జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడటం సిగ్గుచేటని రంగారెడ్డి విమర్శించారు. కృష్ణానదిలో 11.50 లక్షల క్యూసెక్కులకు పైగా ప్రవాహంతో ప్రజలు ప్రాణాలు అరిచేతిలో పెట్టుకుని బతుకుతుంటే అక్కడికి వెళ్లి ప్రభుత్వంపై విమర్శలు చేయడం దురదృష్టకరమన్నారు. వరదలు వచ్చిన మూడో రోజుకి చంద్రబాబునాయుడు జనంలోకి వచ్చారని అబద్దాలు చెప్పడానికి కాకణి గోవర్ధన్‌రెడ్డికి సిగ్గుండాలన్నారు. ఆగష్టు 31న వరద ప్రారంభమైతే సెప్టెంబర్ 1వ తేదీన చంద్రబాబునాయుడు ప్రజల మధ్యలో ఉన్న విషయం వైసీపీ నేతలకు తెలియదా అని అన్నారు. రైలులో హైదరాబాద్ వెళ్తూ వరదల్లో చిక్కుకుంటే నేను సంపాదించిన సంచులను తుమ్మల నాగేశ్వరరావు దాటించాడని కాకాణి కారు కూతలకువస్తున్నాడని మండిపడ్డారు. తోడేరు పక్కనే ఉండే మరుపూరులో కోట్ల విలువైన ప్రభుత్వ భూములను అధికారుల సంతకాలు లేకుండా బంధువుల పేర్లకు దారాదత్తం చేస్తుంటే ఊరుకోవాలా అని ప్రశ్నించారు. భూ ఆక్రమాలపై విచారణలో భాగంగా పోలీసులు, రెవెన్యూ అదికారులు ఒకరి ఇంటికి పోతే నగలు దొంగతనం చేశారని చెప్పడానికి నోరెలా వచ్చిందో అర్థం కాలేదని సోమిరెడ్డి తెలిపారు. ఒక ఎమ్మెల్యేగా, మంత్రిగా పని చేసిన వ్యక్తి రెవెన్యూ, పోలీసు అధికారులను దొంగలని మాట్లాడటం దురదృష్టకరమన్నారు. రోజుకు రెండు సార్లు నన్ను, రోజు మార్చి రోజు చంద్రబాబు నాయుడిని తిడితే చేసిన పాపాలు పోతాయనుకుంటున్నాడేమో.. ఏదీ వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. ఎన్ని వేషాలు వేసినా దోచుకున్న ప్రజాసొత్తు ప్రతి రూపాయిని కక్కిస్తామని సోమిరెడ్డి హెచ్చరించారు. ప్రస్తుత ప్రజలు కష్టాల్లో ఉన్నారనే విషయమైనా గ్రహించి రాజకీయాలను పక్కన పెట్టాలని వారికి హితవు పలికారు. వరద బాధితులను ఆదుకునేందుకు ఎవరికి తోచిన రీతిలో వారు స్పందించాలని ప్రతి ఒక్కరిని కోరుతున్నాం. అందరూ ఉదారంగా స్పందించి ప్రభుత్వానికి విరాళాలు అందజేయాలని పిలుపునిచ్చారు.

# వరద బాధితుల సహాయార్థం ఒక్క రోజు మూల వేతనాన్ని రాష్ట్ర ఖజానాకు జమ



**నెల్లూరు అర్బన్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త** ఇటీవల ఆంధ్ర రాష్ట్రంలో తుఫాను వలన ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా సంభవించిన వరదలు వల్ల ఆపదలో ఉన్న ప్రజలను ఆదుకోవడం మన ప్రాథమిక సామాజిక బాధ్యతగా ఉద్యోగుల నుండి ఒక్కరోజు మూల వేతనాన్ని ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళంగా ప్రకటించాలని నిర్ణయించుకున్నామని భారీ వరదల కారంగా పంటలు, ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులకు అపార నష్టం వాటిల్లిందని బాధిత ప్రజలను వారి స్థలాల నుండి పునరావాస కేంద్రాలకు తరలించడంలో ప్రభుత్వం తీసుకుంటున్న సమర్ధవంతమైన చర్యల వల్ల మానవ నష్టం చాలా తక్కువగా ఉన్నప్పటికీ, విజయవాడ నగరంతో సహా కొన్ని ప్రాంతాలు నేటికీ నీటిలోనే మునిగిపోయి సాధారణ స్థితికి రాలేదు. రోడ్లు తెగిపోవడం, విద్యుత్ లేకపోవటం, ప్రజా రవాణా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉద్యోగస్తులు, ఉపాధ్యాయులు, కార్మిక పెన్షనర్లు, గ్రామ సచివాలయ సిబ్బంది నుండి ఒక రోజు మూల వేతనాన్ని సెప్టెంబర్ నెల జీతం నుండి మినహాయించి, దానిని రాష్ట్ర ఖాజానాకు జమ చేయవల్సిందిగా అన్ని శాఖలకు అవసరమైన సూచనలను అందించవల్సిందిగా రాష్ట్ర జేఏసి నాయకత్వం రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి వినతి పత్రాన్ని ఇవ్వడమైనదని, ఈ కార్యక్రమంలో కలిసిన వారిలో ఏజిజె ఏసీ ఛైర్మన్ కామ్రేడ్ కెవి శివారెడ్డి, సెక్రటరీ జనరల్ కామ్రేడ్ జి. హృదయ రాజు, పశ్చిమ కృష్ణ అధ్యక్షులు కామ్రేడ్ ఏవి సాగర్ కలవడం జరిగిందని నెల్లూరు జిల్లా జేఏసీ ఛైర్మన్ మన్నేపల్లి పెంచలరావు ఆధ్వర్యంలో 4న ఎన్‌జీఓ భవనం నందు ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి రాష్ట్ర జేఏసి నాయకులకు, నెల్లూరు జిల్లాలోని ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్లకు గ్రామ సచివాలయ సిబ్బందికి హృదయ పూర్వక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, వైద్య ఆరోగ్య శాఖ ఎంప్లాయస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న దివంగత నేతలు నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి, మేకపాటి గౌతమ్ రెడ్డిలు



**నెల్లూరు రూరల్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త** ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న దివంగత నేతలు నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి, మేకపాటి గౌతమ్ రెడ్డిలు పేర్లను సంగం, నెల్లూరు బ్యారేజీలకు వారి పేర్లను మార్చడం వారిని అవమానించడమే అని నెల్లూరు మాజీ పార్లమెంట్ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి అన్నారు. బుధవారం నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఒకటి, రెండు తప్పులు జరిగిన మాట వాస్తవం అయిన చంద్రబాబు వందల సంఖ్యలో తప్పులు చేయడం సరికాదని అన్నారు. నాల్గవ సారి ముఖ్యమంత్రి అయిన తర్వాత చంద్రబాబు పేర్ల తొలగింపు కార్యక్రమం పెట్టుకోవడం దారుణమన్నారు. అధికారం శాశ్వతం కాదని ఈ రోజు ఉంటుంది రేపు పోతుంది. కానీ ఎవరూ ఏమి మంచి చేశారన్నది జీవితాంతం ఉంటుందన్నారు. ఉబయ తెలుగు రాష్ట్రాలలో వరదల కారణంగా లక్షలాదిమంది అనేక అవస్థలు పడటం పై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భారీ వర్షాలతో ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లో వరదలతో ఇబ్బందులు పడుతున్న ప్రజల సహాయార్థం రూ. 50 లక్షలు అందజేసినట్లు ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్‌కు 25 లక్షలు, తెలంగాణ రాష్ట్రానికి 25 లక్షల వంతున మొత్తం రూ. 50 లక్షలు ప్రకటించారు. వరదలతో ఇబ్బంది పడుతున్న ప్రజలను ప్రతి ఒక్కరు ఉదారంగా ఆదుకోవాలని, తమ వంతుగా ఈ మొత్తాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు. వరదలతో ఇబ్బంది పడుతున్న వారిని ప్రభుత్వం ఆదుకోవాలని ప్రకృతి ప్రకోపానికి ఇబ్బంది పడిన ప్రతి ఒక్కరిని ఆదుకునేందుకు వైఎస్ఆర్‌సిపి శ్రేణులు అందరు సమిష్టి కృషి చేద్దామని పేర్కొన్నారు. అనంతరం మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ వరద బాధితులను ఆదుకోవడం, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం పక్కన పెట్టి చంద్రబాబు నాయుడు ప్రాజెక్టుల పేర్లు తొలగింపు రాజకీయాలు చేస్తున్నారని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆరోపించారు. జిల్లాకు చెందిన సంగం, పెన్నా బ్యారేజీల ప్రాజెక్టులను దివంగతనేత వైఎస్ఆర్ రాజశేఖర్ రెడ్డి శంకుస్థాపన చేసి, పనులు ప్రారంభించారు. ప్రాజెక్టులను తర్వాత వచ్చిన ఏ ప్రభుత్వం పటించుకున్న దాఖలాలు లేవు. జగన్మోహన్ రెడ్డి అసంపూర్తిగా ఉన్న సంగం, పెన్నా బ్యారేజీ పనులను పూర్తి చేసి, రైతులకు సాగునీటి కష్టాలు లేకుండా చేశారు. నెల్లూరు జిల్లా రైతాంగం కోసం పనిచేసిన మహోన్నత వ్యక్తి నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి అన్నారు. నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి పేరు పెన్నా బ్యారేజికి పెట్టి మహనీయుని సేవలను నేటి తరాలు గుర్తుంచుకునేలా చిరస్థాయిగా నిలిపారన్నారు. సంగం, పెన్నా బ్యారేజ్‌లకి మేకపాటి గౌతమ్ రెడ్డి నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి పేర్లనే కొనసాగించాలని చంద్రబాబును డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా అధ్యక్షులు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సంగం బ్యారేజ్‌కు మేకపాటి గౌతంరెడ్డి పేరును, నెల్లూరఉ బ్యారేజ్‌కి నిజాయితీపరుడుగా ఉన్న నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి పేర్లను తొలగించడం దుర్మార్గమన్నారు. జిల్లా అభివృద్ధిలో వైఎస్ఆర్‌ది చెరగని ముద్ర అని అన్నారు. శ్రీ సిటీ కృష్ణపట్నం పోర్టు, అలాగే సంగం బ్యారేజ్, నెల్లూరు బ్యారేజ్‌లు వైఎస్ఆర్ హయాంలోనే పురుడు పోసుకున్నాయన్నారు. నెల్లూరు బ్యారేజ్‌కి టిడిపి ప్రభుత్వం 88 కోట్లు ఖర్చు చేస్తే వైఎస్ రాజశేఖర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాలు కలిసి 174 కోట్లు ఖర్చు చేసేయని తెలిపారు. సంఘం బ్యారేజ్‌కు టిడిపి ప్రభుత్వం 85 కోట్లు ఖర్చు చేస్తే వైసిపి కుటుంబం 160 కోట్లు ఖర్చు చేసి ప్రాజెక్టును పూర్తి చేసారన్నారు. ఇప్పటికైనా టిడిపి ప్రభుత్వం నెల్లూరు సంఘం బ్యారేజ్‌ల పేర్ల మార్పు ప్రక్రియకు స్వస్తి పలకాలని కోరారు. విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి, జడ్పి ఛైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, విజయా డైరీ ఛైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, మాజీ డిసిసిబి ఛైర్మన్ ఆనం విజయ్ కుమార్ రెడ్డి, మాజీ ఏఎంసి ఛైర్మన్ పేర్నాటి కోటేశ్వర రెడ్డి, ముత్తుకూరు మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్దన్ రెడ్డి, బట్టేపాటి నరేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సర్వేపల్లి రాధాకృష్ణ జీవితం ఆదర్శనీయం

### వేమిరెడ్డి దంపతులు



**నెల్లూరు రూరల్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త** మనకు విద్యాబుద్దులు నేర్పి, ఉత్తమ జీవితానికి బాటలు చూపే ఉపాధ్యాయులు సమాజ మార్గనిర్ధేశకులని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు అన్నారు. గురువారం జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయులకు, ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఉన్నతమైన ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చిన మన దేశ రెండో రాష్ట్రపతి, మేధావి, విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతికి గుర్తుగా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించుకుంటున్నామని అన్నారు. దేశానికి అత్యంత విలువైన సేవలు అందించిన సర్వేపల్లి రాధాకృష్ణ జీవితం నేటి యువతకు ఆదర్శనీయమని అన్నారు. మానవ జీవన వికాసానికి ఆదర్శపు గురువేనని అందుకే పెద్దలు మాతృదేవో భవ, పితృదేవో భవ, ఆచార్య దేవోభవ అన్నారని గుర్తు చేశారు.

# విజయవాడ వరద సహాయక చర్యలో బుచ్చి కమీషనర్



**బుచ్చి సెప్టెంబర్ 4 ప్రభాతవార్త** విజయవాడ వరద సహాయక చర్యల్లో బుచ్చిరెడ్డిపాళెం కమీషనర్ చంద్రశేఖం రెడ్డి ఆయన బృందం పాల్గోన్నారు. విజయవాడలో ముంపు ప్రాంతాలకు పారిశుద్యం, త్రాగునీరు ఆహారం వంటి పలు అంశాలపై ప్రత్యేకాధికారిగా కమీ షనర్ చంద్రశేఖర్‌రెడ్డిని ప్రభుత్వం ఏ ర్పాటు చేసింది. ప్రజలకు అడుగడు గున ధైర్యం చెబుతు ఇంటింటికి వెళ్ళి ఆహారం,త్రాగునీరు అందిస్తున్నట్లు తెలిపారు.

# కందుకూరు మున్సిపల్ కమీషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన కొర్రపాటి అనూషని మర్యాదపూర్వకంగా కలిసిన తెలుగుదేశం పార్టీ నాయకులు



**కందుకూరు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త** పట్టణ టీడీపీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, ఉపాధ్యక్షులు వడ్డేళ్ల రవిచంద్ర, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధు, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్, రాష్ట్ర మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ సలాం, పట్టణ తెలుగు యువత అధ్యక్షులు సవిడిబోయిన వెంకటకృష్ణ, మాజీ కౌన్సిలర్లు మహర్షి శ్రీను, తలమంచి బ్రహ్మయ్య, పార్టీ నాయకులు షేక్ రూబీ, షేక్ ఫిరోజ్, ముప్పవరపు వేణు, గుమ్మా శివ, కంద్రా నరసయ్య, తదితరులు కమీషనర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

# పోలీసుల అనుమతితో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేయాలి



**ఉలవపాడు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త** వినాయక చవితి పర్వదిన సందర్భంగా విగ్రహాలు ఏర్పాటు చేసుకునే వారు పోలీసు అనుమతి విధిగా పొందాలని ఉలవపాడు ఎస్సై అంకమ్మ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ పోలీసు పర్మిషన్ కోసం లింక్ ద్వారా ఆన్‌లైన్ ఓపెన్ పోర్టల్ నందు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసిన వారికి పోలీసు స్టేషన్ నుండి ఎంత చలానా కట్టాలో వారి రిజిస్టర్ మొబైల్ నెంబరుకు పేమెంట్ ఐడీ వస్తుందన్నారు. ఈ ఐడీతో మీ సేవకు వెళ్లి పేమెంట్ చెల్లించిన తర్వాత పోలీసు అనుమతి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ అనుమతి పత్రాన్ని కమిటీ వారు దగ్గర ఉంచుకోవాలన్నారు. వినాయక చవితి విగ్రహాలు ఏర్పాటు చేసుకునే వారు ఇవ్వన్నీ పాటించాలని తెలిపారు.

# పల్లెల్లో జోరుగా బెల్టు షాపులు : చోద్యం చూస్తున్న అధికారులు



**ఉలవపాడు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త** కొత్తగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం బెల్టు షాపుల నిషేదం విధించడానికి కసరత్తు చేస్తుంటే పల్లెల్లో బెల్టు షాపుల్లో మద్యం అమ్మకాలు జోరుగా కొనసాగుతున్నా తమకేమి పట్టనట్లు సంబంధిత అధికారులు వ్యవహారిస్తున్నారు. పల్లెల్లో తాగడానికి మంచినీరు దొరకడం కష్టంగా ఉన్నా మద్యం మాత్రం ఏరులై పారుతుంది. 30 మందికి ఒక షాపు లెక్కన, లేకుంటే ఇంటి వద్దకే తీసుకొచ్చే విధంగా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి. ఉదయం మొదలుకొని రాత్రి వరకు ఎడతెరిపి లేకుండా అమ్మకాలు సాగుతుండటంతో మందుబాబుల హడావుడి కూడా అదే స్థాయిలో కనిపిస్తుంది. రోడ్లపై గొలచేస్తూ ఎక్కడంటే అక్కడే పడిపోతున్నారు. ఒక మనిషికి మూడు బాటిళ్ల చొప్పునివ్వాలనే నిబంధన ఉండగా బెల్టు షాపుల నిర్వాహకుల వద్ద మాత్రం కేసుల కొద్ది మందు బాటిళ్లు ఉంటున్నాయి. షాపు నిర్వాహకులు బెల్టు షాపుల వారి నుంచి ఒక్కో బాటిల్‌కు అదనంగా రూ.10 తీసుకొని ఎక్కువ బాటిళ్లు ఇస్తున్నట్లు సమాచారం. పల్లెల్లో మాత్రం ఎమ్మార్పీ కంటే రూ.60లేక రూ.70 లు అదనంగా తీసుకుని అమ్ముకుంటున్నారు. తెల్లవారేసరికి మందుబాబులు మద్యం తీసుకుని హడావుడి చేస్తుంటే మహిళలు భయాందోళనకు గురవుతున్నారు. ఇన్ని జరుగుతున్నా సంబంధిత ఎక్సైజ్ అధికారులు చూసిచూడనట్లు వ్యవహారిస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు.

## హత్యాయత్నం కేసులో ముద్దాయిలు అరెస్టు

మనుబోలు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త : మండల కేంద్రమైన మనుబోలు గ్రామానికి చెందిన మొలకల శశిధరరెడ్డిపై హత్యాత్నం కేసులో ఇద్దరు ముద్దాయిలను బుధవారం అరెస్టు చేసినట్లు ఎస్సై ఎస్.రాకేష్ తెలిపారు. జులై నెలలో మొలకల శశిధర్‌రెడ్డి ఇంటికి వెళ్లి గూడూరుకు చెందిన కంచర్ల ధనరాజు, చెన్నూరు గ్రామానికి చెందిన సాయికుమార్, మరో యువకుడు మొలకల శశిధర్‌రెడ్డిపై కత్తులతో దాడి చేసిన సంగతి తెలిసిందే. ఈ దాడి అనంతరం ముగ్గురు నిందితులు పరారయ్యారు. ఇద్దరు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకుని బుధవారం అరెస్టు చేసి కోర్టుకి హాజరు పరచగా రిమాండ్ విధించారు. మరో నిందితుడు కోసం పోలీసులు గాలిస్తున్నారు.

## సమతుల్యతా ఆహారం ఆరోగ్యానికి శ్రీరామరక్ష



**వింజమూరు, సెప్టెంబర్4ప్రభాతవార్త :** ఆహారం తీసుకోవడంలో సమతుల్యత పాటిస్తే ఆరోగ్యానికి శ్రీరామరక్షగా నిలుస్తుందని వింజమూరు ఐసిడిఎస్ సిడిపిఒ పద్మజాకుమారి పేర్కొన్నారు. బుధవారం పౌష్టికాహార మాసోత్సవాల్లో భాగంగా మండలంలోని ఊటుకూరు, వింజమూరు జిబికెఆర్ ఎస్టీకాలనీలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహార మాసోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా సిడిపిఒ మాట్లాడుతూ బాలింతలు, గర్భవతులు వివిధ ఆహారాన్ని వివేకంతో ఎంచుకొని వినియోగించుకోవాలన్నారు. గర్భంతో ఉన్నప్పుడు, తల్లి బిడ్డకు పాలు ఇస్తున్నప్పుడు అదనపు ఆహారంతోపాటు జాగ్రత్తలు కూడా పాటించాలన్నారు. బిడ్డకు 4నుండి6నెలల వయసు వచ్చేదాక తల్లిపాలు మాత్రమే ఇవ్వాలన్నారు. తల్లిపాలు బిడ్డకు రెండేళ్ళు వచ్చేంతవరకు ఇవ్వవచ్చన్నారు. శిశువులకు 4నుండి 6నెలల వయసులో అదనపు ఆహార పదార్థాలను ఇవ్వాలన్నారు. పిల్లలు, కౌమార దశలో ఉన్నవారు తగినంత ఆహారాన్ని తీసుకోవాలన్నారు. ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు సమృద్ధిగా తీసుకోవాలన్నారు. జంతుసంబంధ ఆహార పదార్థాలను పరిమితంగా వాడాలన్నారు. అతిగా ఆహారాన్ని తినరాదన్నారు. ఉప్పును పరిమితంగా వాడాలని, శుభ్రమైన, సురక్షితమైన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లను ,వంట పద్ధతులను అనుసరించాలన్నారు. నీటిని తగిన పరిమాణంలో తాగుతూ కూల్‌డ్రింక్స్‌కు దూరంగా ఉండాలన్నారు. చక్కెరను పరిమితంగా వాడాలన్నారు. పౌష్టికాహారంలో 7రకాలైన మాంసపు కృత్తులు, పిండిపదార్థాలు, కొవ్వుపదార్థాలు, పీచు పదార్థాలు, విటమిన్లు, ఖనిజలవణాలు, నీరు తగినంతగా తీసుకోవాలన్నారు. అనంతరం సర్పంచ్ రొడ్డా వెంగమ్మ మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు సూచించిన విధంగా గర్భిణీలు, బాలింతలు మంచి పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. గర్భవుతులు హిమోగ్లోబిన్ స్థాయి తగ్గకుండా పాలు, గుడ్లు, అరటిపండ్లు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్‌లు సుజాత, షకీల, ఎఎన్ఎం సుజాత, ఎంఎల్‌హెచ్‌పి శివరాణి, అంగన్‌వాడీ కార్యకర్తలు శుభలక్ష్మి , సుబ్బరత్నమ్మ, దీక్ష, శారద, గర్భిణీలు, బాలింతలు , మహిళలు , ఆయాలు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ ఔదార్యం



**వింజమూరు, సెప్టెంబర్4ప్రభాతవార్త:** వింజమూరు మండలం గుండెమడకలకు చెందిన వేములపాటి మహేష్ రోడ్డు ప్రమాదంలో మ ృతిచెందిన విషయం విదితమే. విధినిర్వహణలో వార్త సేకరణ లో భాగంగా బుధవారం వేములపాటి మహేష్ కుటుంబ పరిస్థితులను తెలుసుకున్న జర్నలిస్ట్ గడ్డం పకీరయ్య మృతుడు నిండు గర్భిణీగా ఉన్న మహేష్ భార్య శిరీషకు 10వేల రూపాయలు ఆర్థికసాయాన్ని అందించారు. ఈసందర్భంగా ఆ యన మాట్లాడుతూ మహేష్ కుటుంబ పరిస్థితులు అత్యంత దారుణంగా ఉన్నాయని 9నెలల క్రితం మహేష్ అన్న అనారోగ్యంతో మృతి చెందడం, మరో అక్క మానసిక వికలాంగురాలు కావడం, తల్లిదండ్రులు వయసు పైబడిన వారు కావడం చాలా బాధించిందని పెళ్ళయిన 2సంవత్సరాలకే మహేష్ మృతిచెందడం బాధాకరమన్నారు. వారి పరిస్థితిని చూసి తనకు చేతనైన సాయం అందించానని, మరికొంతమంది దాతలు ముందుకు వచ్చి ఆదుకోవాలని ఆయన కోరారు.

## మధ్యహ్నాం భోజనం మరియు పారిశుధ్యం పై తగు జాగ్రత్తలు.



**కొడవలూరు సెప్టంబరు ప్రభాతవార్త:** మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు బుధవారం మధ్యహ్నాం భోజనం మరియు పారిశుధ్యం పై మండల విద్యాదికారులతో, ఎంపీడీవో సుబ్రహ్మణ్యం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ముఖ్యంగా వెల్‌ఫేర్ అసిస్టేంట్లు సోమవారం మరియు గురువారం వారి మొబైల్‌లోని ఐఎంఎస్ యాప్ ద్వారా ఎప్పటికప్పుడు భోజనం ప్రోవిజన్ మరియు పారిశుధ్యం విషయం పై అఫ్‌డేట్ చేయాలని సూచించారు. అదేవిధంగా విద్యాకమిటీ చైర్మన్లు కూడా బుధ, శుక్రవారాలలో ఈ విషయాలపై అప్‌డేట్ చేయాలని కొరారు. ఈ విషయంతో పాటు వారిని మధ్యాహ్నాం భోజనం సమయంలో పిల్లలకు వడ్డించక ముందే భోజనం పరిశీలించాలన్నారు. ఇలా చేయటం వలన పిల్లల పట్ల ఏటువంటి అపసృతి కలగ కుండా నిరోధించ వచ్చు అని తెలిపారు. అంతేకాకా ముఖ్యంగా పారిశుధ్యంపై పిల్లకు తగు జాగ్రాతలు తెలపాలని సూచించారు. కాంపౌడు ఉన్న ప్రతి పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమం చేపాటతామని తెలియజేశారు. అనంతరం అంశాలపై మండల విద్యాదికారులు వసంత కుమారి, అంకయ్య పలు సూచనలు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యయులతో, స్కూల్ పాఠశాల విద్యాకమిటీలతో మరియు వెల్‌ఫేర్ అసిస్టేంట్స్ తదితరులు పాల్గోన్నారు.

## గర్భవతులకు బాలింతలకు రక్తహీనత పై అవగాహన.



**కొడవలూరు సెప్టంబరు 4 ప్రభాతవార్త:** పౌష్టికాహార మాసోత్సవాలలో భాగంగా కోవూరు ప్రోజెక్టు, నార్త్ రాజుపాలెం సెక్టారు కోడవలూరు మండలం, నార్త్‌రాజుపాలెం పంచాయితీలోని చంద్రబాబు నాయుడు కాలనీ నందు బుధవారం పోషకాహారంలోని విలువలు గురించి గర్భవతులకు మరియు బాలింతలకు అంగన్వాడీ సూపర్‌వైజర్ టి. నాగభూషణమ్మ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమె గర్భవతులకు మరియు బాలింతలకు అనిమీయా (రక్తహీనత) గురించి, మరియు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు గల ఆహరం గురించి తెలియజేశారు. అంతేకాక వారికి చిరుదాన్యతో తయారిచేసిన పదార్థలు ఉచితంగా ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా పోలీసు మంజుల, సుదర్శనమ్మ, ఎడబ్ల్యూహెచ్ పోలేరమ్మ, పోదువు మహిళ రమణమ్మ గ్రామస్తులు మరియు అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గోన్నారు.

## వినాయక చవితి మండపాలకు అనుమతి తప్పనిసరి



**ఉదయగిరి, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** వినాయక చవితి పండుగగకు ఏర్పాటు చేసే మండపాలకు విగ్రహాలకు ప్రభుత్వం సింగిల్ విండో విధానం ఏర్పాటు చేసిందని ఉదయగిరి ఎస్సై కర్నాటి ఇంద్రసేనారెడ్డి తెలిపారు. ఉదయగిరి పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగిల్ విండో విధానం వలన సచివాలయాల నుండి కానీ మీ సేవలో నుండి కానీ మొబైల్ యాప్ లో నుండి కానీ అనుమతులు తీసుకో వచ్చని పరిశీలించిన తర్వాత వారికి అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. అగ్నిమాపక శాఖ పోలీస్ శాఖ విద్యుత్ శాఖల నుండి తప్పనిసరిగా అనుమతులు పొందాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అనుమతులు లేకుండా మండపాల్లో కార్యక్రమాలు నిర్వహించిన పోలీస్ శాఖ చట్టపరమైన చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. ఎవరికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో సంతోషంగా పండుగను అందరూ జరుపుకోవాలని ఆయన్ని సందర్భంగా కోరారు.

## ఉదయగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా వెంకట్రావు




**ఉదయగిరి, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఉదయగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ వి. గిరిబాబు బదిలీల్లో భాగంగా ఉదయగిరి నుండి బదిలీ కావడంతో ఆయన స్థానంలో గుంటూరు రేంజ్ నుండి సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట్రావు బాధ్యతలను స్వీకరించారు. బుధవారం బాధ్యతలు స్వీకరించిన ఆయన సర్కిల్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు ప్రశాంతమైన జీవితాన్ని గడిపే విధంగా సిబ్బందితో కలిసి చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉన్నతాధికారుల సూచనల మేరకు విధులు నిర్వహిస్తామని అందరు సహకరించాలని ఆయన సందర్భంగా కోరారు.

## విజయవాడ వరద సహాయక చర్యలలో ఎమ్మెల్యే కురుగోండ్ల



**రాపూరు, సెప్టంబరు4ప్రభాతవార్త :** రెండు రోజుల క్రితం సంబవించిన వరదల కారణంగా అతలాకుతలమైన విజయవాడలో వరద సహాయకచర్యలలో వెంకటగిరి ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ పాల్గోని భాదితులకు అండగా నిలుస్తున్నారు. బుదవారంవిజయవాడలోని సింగ్ రోడ్డు ప్రాంతంలో ఇతర నాయకులతో కలసి పర్యటించిన ఆయన వరద బాధితులకుఅవసమరైన ఏర్పాట్లును తెలుసుకోని వారికి సాయం అందేలా అధికారులతో మాట్లాడారు. భాదితులకు ఆహారాన్నిఆయన నాయకులతో కలసి అందజేశారు. ఈ సందర్బంగా ఆయన భాదితులతో మాట్లాడుతూ ఎవ్వరూ ఆధైర్యపడవద్దనివరద భాదితులు ప్రతి ఒక్కరిని ఆదుకునేందుకు ముఖ్యమంత్రి వరద ప్రాంతాలలో అలుపెరుగక ప్రయాణిస్తూక్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన సహాయక చర్యలపై ఎప్పటికప్పుడు అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ భాదితులకుఅండగా నిలుస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరికి ఆహారం, నీరు అందేలా ఆయన చర్యలు చెపట్టడం జరిగిందన్నారు. వరద బాధితులకు అండగా నిలిసేందుకు కూటమి ప్రభుత్వంలోని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర నాయకులువరద ప్రాంతాలలో పర్యటిస్తూ అధికారులను భాదితులను ఆదుకునేలా అప్రమత్తం చేస్తున్నారని వివరించారు. ఈయన వెంట వెంకటగిరి నియోజకవర్గానికి చెందిన నాయకులు రూరల్ మండల పార్టీ ఆధ్యక్షుడు చంద్రమౌళీశ్వర రెడ్డి, బీరం రాజేశ్వర రావు, రంగినేని రాజా, అవ్వా సత్యం, పర్చూరి నర్సయ్య, సత్యం, టి.వి.ఆర్, మంకు ఆనంద్, కోటి తదితరులున్నారు.

## చిరుధాన్యాలలో మంచి పోషక విలువలు



**రాపూరు, సెప్టంబరు4ప్రభాతవార్త :** చిరుధాన్యాలలో మంచి పోషక విలువలు వుంటాయని వాటిని ఆహారంగా తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగావుండవచ్చని వేపినాపి సెక్టార్ అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సౌజన్య తెలిపారు. పోష్టికాహార మాసోత్సవాలలో బాగంగా బుదవారం కంభాలపల్లి పంచాయితీ పరిధిలోని కుమ్మరిగుంటలో పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ పేరటిలో పండే పలు కూరగాయలు, మునగాకు, ఇతర ఆకు కూరలలో పోషకవిలువలు ఎక్కువగా వుంటాయని వాటిని రోజు వారి ఆహార ంలో చేర్చుకోని తినడం ద్వారా మంచి ఆరోగ్యంపోందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు చందన, సరస్వతి, సుజాత, ఆశా కార్యకర్తఅమరావతి, పలువురు గర్భవతులు, బాలింతులు వున్నారు.

## ఉదయగిరి సీఐ వీ.గిరిబాబు బదిలీ



**ఉదయగిరి, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఉదయగిరి సర్కిల్ సబ్ ఇన్స్పెక్టర్ వి. గిరిబాబు సాధారణ బదిలీల్లో భాగంగా బదిలీ అయ్యారు. మూడు సంవత్సరాలు పూర్తిగా విధులు నిర్వహించి ఉదయగిరి సర్కిల్ పరిధిలోని సిబ్బంది మరియు ప్రజలతో మంచి అధికారిగా పేరు తెచ్చుకున్న గిరిబాబు లాంటి అధికారి అరుదుగా ఉంటారని స్థానికులు అన్నారు. ఉదయగిరి ఎస్సై ఇంద్రసేనారెడ్డి ఏఎస్ఐ శ్రీనివాసులు రైటర్ హనుమంతురావు సర్కిల్ సిబ్బంది కలిసి ఆయనను శాలువా కప్పి సత్కరించారు. విధి నిర్వహణలో సిబ్బందిని సమన్వయ పరుచుకుంటూ ఉండేవారని అన్నారు. సిబ్బందికి ఎలాంటి ఇబ్బంది వచ్చినా తాను ముందు ఉండి తెలిపారు. స్టేషన్కు బాధితులలో ఎవరైనా ఆర్థిక ఇబ్బంది ఉంటే వారిని తగిన రీతులు ఆదుకునే వారిని ముఖ్యంగా మహిళలకు అన్యాయం జరిగితే ఒప్పుకోరని తెలిపారు. ఆయన విధులు నిర్వహించినంత కాలం ఉదయగిరి సర్కిల్ పరిధిలోని నాలుగు మండలాలలో ఎక్కడ ఏ క్షణం ఎవరికీ ఇబ్బంది వచ్చిన నిమిషాలలో క్షేత్రస్థాయిలో విచారణకు వెళ్లేవారని ఎస్సై ఇంద్రసేనారెడ్డి తెలిపారు. ఒక ఉన్నత అధికారిగా కేసులను విచారణ చేసి కోర్టులో హాజరు పరిచే వారిని చట్ట పరిధిలో ఆయన చేసిన సేవలు ప్రభుత్వం నుండి అందుకున్న సేవ పథకాలే నిదర్శమని పలువురు నాయకులు తెలిపారు. పోలీస్ శాఖలో నిజాయితీగా విధులు నిర్వహించే ఇలాంటి అధికారులు ఉదయగిరి లాంటి ప్రాంతంలో కలిసి పనిచేయడం సంతోషంగా ఉందని సర్కిల్ సిబ్బంది తెలిపారు.

## నేత్రదానంతో మరో జన్మ



**నెల్లూరు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త- వైద్యం :** నేత్రదానం చేసి మళ్లీ జీవించొచ్చని జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఫోగ్రాం మేనేజర్ డాక్టర్ ఎం.శార్వాణి అన్నారు. 39వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలను పురస్కరించుకుని బుధవారం జిల్లా అంధత్వ నివారణ సంస్థ ,కమ్యూనిటీ పారా మెడికల్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో వేదాయపాలెం, చైతన్యపురిలో శ్రీదుర్గా కాలేజీ ఆఫ్ నర్సింగ్ నందు జరిగిన నేత్రదాన అవగాహన సదస్సులో డాక్టర్ ఎం.శార్వాణి మాట్లాడుతూ భారతదేశంలో దాదాపు 12 లక్షల మందికి కార్నియల్ అంధత్వముందని, వారిలో 60శాతం 30 సంవత్సరాల లోపు వారే అన్నారు. వారికి నేత్రదానం చేసి కళ్ళను అమర్చడం వల్ల చూపు పొందగలుగుతారని, అలాగే నేత్రదానం చేసిన వారు మళ్లీ జీవించడం వంటి అనుభూతి ఉంటుందని తెలిపారు. నేత్రదానంపై విద్యార్థి దశ నుంచే అవగాహన కలిగి ఉండాలని, నేత్రదానాన్ని ఒక కుటుంబ సాంప్రదాయంగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. మనిషి చనిపోయిన తర్వాత 6 నుంచి 8 గంటలోపు నేత్రాలను సేకరిస్తారని, పుట్టకతో 25శాతం మంది, పోషకాహార లోపం, విటమిన్ ఏ లోపం వల్ల కొంత మంది అంధులుగా మారుతున్నారని డబ్ల్యూహెచ్ఓ వివరించిందని అన్నారు. నేత్రదానం తర్వాత ఎలాంటి వికృత రూపం ఉండదని, కేవలం కంటిలోని నల్లగుడ్డు మాత్రమే తీస్తారని, కన్ను యధావిధిగా ఉంటుందని తెలిపారు. ఒక వ్యక్తి నేత్రదానం చేస్తే ఇద్దరికి కంటి చూపు ప్రసాదించవచ్చని తెలిపారు. నేత్రదానంపై ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు కృషి చేయాలన్నారు. నేత్రదానానికి వయసుతో సంబంధం లేదని, కంటి అద్దాలు ధరించేవారైనా బీపీ, షుగర్, వ్యాధిగ్రస్తులైన మరణానంతరం తమ నేత్రాలను దానం చేయవచ్చన్నారు. ఎయిడ్స్, హెపటైటిస్, రేబిస్, సిఫిలిస్ వంటి వ్యాధులు ఒకరి నుండి మరొకరికి సంక్రమించే అవకాశం ఉన్నందున అట్టి వ్యాధులు ఉన్న వారు మరణించిన వారి నేత్రాలను సేకరించరని అన్నారు. అనంతరం డాక్టర్ శార్వాణిని, శ్రీనివాసరావుని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దుర్గా కాలేజీ ఆఫ్ నర్సింగ్ వ్యవస్థాపకులు చవ్వా దుర్గారెడ్డి, జిల్లా న్యాయసేవాదికార సంస్థ మెంబర్ ఇరగబోయిన శ్రీనివాసరావు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ రాష్ట్ర అధ్యక్షులు కుడుముల సుబ్బారావు, విశ్రాంత ఏఎస్సై మహబూబ్ భాషా, పీహెచ్‌సీ నాయకులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు, ఓ.మస్తానయ్య, జీజీహెచ్ ఆప్తమాలజిస్టు ఆఫీసర్ బి.శ్రీనివాసరావు, ఎఫ్పీజ్ పాల్గొన్నారు.

## వినాయకుడి విగ్రహాల ఏర్పాటుకు సింగిల్ విండో విధానం



**సంగం సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :** వినాయక చవితి సందర్భంగా విగ్రహాలు ఏర్పాటు చేసే వారు తప్పని సరిగా సింగిల్ విండో విధానం ద్వారా అనుమతి తీసుకోవాలని సిఐ వేమారెడ్డి తెలిపారు. వినాయక విగ్రహాల ఊరేగింపు సందర్భంగా మైకులు డిజేలు, ఏర్పాటు చేస్తే చలానా కట్టి అనుమతి పొందాలని ఆయన తెలిపారు. వినాయక చవితి ఉత్సవాల్లో అవాంచనీయ సంఘటనలు జరిగితే కమీటిదే బాధ్యత అని సిఐ స్పష్టం చేశారు. ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి వేడుకలు నిర్వహించుకోవాలని చెప్పారు.

## రెడ్ క్రాస్ మెంబర్‌గా సూరాయపాళెం పవన్‌కుమార్



**సంగం సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :** సంగం మండలం జెండాదిబ్బ గ్రామానికి చెందిన సూరాయపాళెం పవన్‌కుమార్‌నిఇండియన్ రెడ్‌క్రాస్‌లో లైఫ్ మెంబర్‌గా ఎంపికైయ్యారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రజలందరికి రక్తదానం వల్ల జరిగే మంచి గురించి తెలియజేస్తానని, సంగం మండలం పరిధిలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయిస్తానని హామి ఇచ్చారు. నాయకులు, యువకులు ఏదైనా ఫంక్షన్‌ల సమయంలో ఎక్కువగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు మేలు చేయాలని ఆయన కోరారు.

## విజయవాడ ముంపు బాధితులను ఆదుకోండి



**ఉదయగిరి, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:** ఇటీవల తుఫాను కారణంగా ఉధృతంగా కురిసిన వర్షాలకు విజయవాడ సిటీ పూర్తిగా మునకయంలో తేలిందన్నారు. ఈ కారణంగా ముంపువాసులను ప్రభుత్వం ఆదుకోవాలని ఉదయగరిరి జనసేన నాయకులు భోగినేని కాశీ రావు కోరుకుంటున్నారు. ఇప్పటికే మంత్రులు ఎమ్మెల్యేలు ముంపు వాసులకు అండగా నిలవడం ఆనంద దాయకమన్నారు. అదే విధంగా ఐదవ తేదీ తుఫాను ఉందని వాతవారణ హెచ్చరిక వారు తెలియజేసిన సందర్భంలో ఎటువంటి అవాంఛనీయ సందర్భంగా జరగకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు అధికారులను ఆదేశించారని వారు కోరారు. బాధితులను సురక్ష ప్రదేశాలకు తరలించవలసిందిగా మరీ మరీ కోరుకున్నామన్నారు. అదే విధంగా వ్యాపారవేత్తలు విరాశాలు ఇచ్చినవారికి ధన్యవాదాలు తెలిపారు. ఉదయగిరి నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు భారీగా విరాళాలు సేకరించి వరద బాధితులను ఆదుకోవాలని ఆయన కోరారు.

## విజయవాడ వరద సహాయక చర్యల్లో నిమగ్నమైన కావలి ఎమ్మెల్యే దగుమాటి



**కావలి, సెప్టెంబరు 4 ప్రభాతవార్త :** విజయవాడ వరద సహాయక చర్యల్లో మంత్రి నిమ్మల రామానాయుడుతో కలిసి నిద్రాహారాలకు స్వస్తి చెప్పి కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి మానవత్వం చాటిచెబుతూ అందరి మన్ననలు పొందుతున్నారు. విజయవాడ 17వ డివిజన్ తారకరామనగర్ వరద సహాయక చర్యల్లో బాధితుల్ని ఎప్పటికప్పుడు ఆదుకుంటున్నారు. తాగునీరు, పాలు, ఆహారం, వైద్య సేవల్ని కావలి ఎమ్మెల్యే దగుమాటి స్వీయ పర్యవేక్షణలో నిర్వహిస్తున్నారు. అక్కడ నీటి మట్టాన్ని పరిశీలించి మోటార్ల సామర్థ్యం పెంచాలంటూ అధికారుల్ని ఆదేశించారు. పునరావాస కేంద్రాలలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మందులు, ఆహార పంపిణీలో ఎమ్మెల్యే దగుమాటి పాల్గొని అందజేశారు. ఎప్పటికప్పుడు అప్రమత్తంగా వుండాలంటూ పోలీసులకు, మున్సిపల్ అధికారులకు పలు సూచనలు అందజేశారు.

## వైరల్ వ్యాధులపై తగిన చర్యలు చేపట్టాలి
## ఆర్డీవోను కలిసిన సిపియం నేతలు



**కావలి, సెప్టెంబరు 4 ప్రభాతవార్త :** సీజనల్ వైరల్ వ్యాధుల వల్ల జ్వరాలు, దగ్గు, జలుబు, విపరీతమైన ఒళ్లు నొప్పులు తదితర వ్యాధులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వ్యాధులను అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని సిపియం నేతలు డిమాండ్ చేశారు. బుధవారం సిపియం పార్టీ ఆధ్వర్యంలో నేతలు ఆర్డీవోను కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో సిపియం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడారు. పట్టణంలో వైరల్ వ్యాధులు ప్రజల్ని చుట్టుముట్టాయన్నారు. వైద్యం కోసం వెళితే ప్రైవేట్ వైద్యశాలలు వేలాది రూపాయలు ఖర్చవుతుందని చెబుతున్నాయన్నారు. పేదలకు చాలా భారంగా మారిందన్నారు. ప్రభుత్వమే వైద్యం అందించి ఆదుకోవాలన్నారు. ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించి పేదలకు ఉచితంగా వైద్యంతో పాటు మందులు పంపిణీ చేయాలన్నారు. పట్టణంలో మురికి గుంటల్లో ఆయిల్‌బాల్స్, కాలువలలో పిచికారి, రోడ్ల వెంబడి బ్లీచింగ్, దోమల నిర్మూలనకు ఫాగింగ్ లాంటి చర్యలు చేపట్టాలన్నారు. శుభ్రమైన మంచినీరు అందించాలన్నారు. ఇంకా వర్షాలు కురిసే పరిస్థితులు వున్నందున వైరల్ జ్వరాలు, అంటువ్యాధులు ప్రబలక ముందే అధికారులు తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపియం నాయకులు జి.మధుసూదన్‌రావు, డి.కృష్టయ్య, పి.తిరుపాలు, యం.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పొదలకూరులో లే అవుట్‌లకు బినామి సోమిరెడ్డా..?



**పొదలకూరు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** గతంలో పొదలకూరులో లే అవుట్‌లన్నీ కాకాణి బినామీలని ఓటిచ్చి ప్రచారం చేసిన ఇప్పటి సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నేడు ఆ లేఅవుట్‌లకి బినామీగా మారిపోయాడని స్థానికులు కోడైకూస్తున్నారని పొదలకూరు పంచాయితీ ఉప సర్పంచ్ వాకాటి శ్రీనివాసులు రెడ్డి ఆరోపించారు. నిన్నా మొన్నటి దాక అక్రమ లే అవుట్‌లు కాకాణి బినామీలు అంటూ గగ్గోలు పెట్టిన సోమిరెడ్డి నేడు ఎందుకని కిమ్ అనకుండా ఉన్నాడని ఒక ఎకరాకి ఎంత దండుకొని దాచుకున్నాడో జనానికి అర్థమైపోయిందని సోమిరెడ్డికి అర్థం కావడం లేదని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి మాసాలు పూర్తి కాకముందే అవినీతిలో సోమిరెడ్డి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సంపాదించాదని సర్వేపల్లి ప్రజలు కన్నీళ్లతో ఆవేదన పడుతూ చెబుతున్నారని ఆయన ఆరోపించారు. పొదలకూరు లేఅవుట్‌లల్లో యజమానులను బెదిరించి, భయపెట్టి ఎకరానికి ఇంత అంటూ నిర్ధాక్షిణ్యంగా సోమిరెడ్డి దండుకున్నాడని శ్రీనివాసులు రెడ్డి ఆరోపించారు. నిత్యం జనాల్లో ఉండే కాకాణి గోవర్ధన్ రెడ్డి అభివృద్ధి ఆకాంక్షే ఆలోచిస్తాడని సోమిరెడ్డి మాత్రం, ఓడిపోయిన ప్రతిసారి ప్రజల కంటికి కనపడకుండా మళ్లీ ఎలక్షన్‌లోనే ఓటు వేయమని అడుక్కుంటాడని ఆయన ఆరోపించారు. కానీ కాకాణీ గోవర్ధన్ రెడ్డి అధికారంతో బంధం లేకుండా ఎప్పుడూ ప్రజల్లో ఉంటూ వాళ్ల సమస్యలు తీర్చటంలో అహర్నిశలు పోరాడుతారని అన్నారు. పొదలకూరులో ఇటీవల వైఎస్ఆర్‌సిపి సీనియర్ నాయకుడు గోపాల్ రెడ్డి ఇంట్లో అధికారాన్ని అడ్డం పెట్టుకొని అన్యాయంగా ఆయన గౌరవాన్ని అప్రతిష్ఠ పాలు చేయాలని సర్చ్ చేయించారు. కానీ కాకాణి ఆయనకు అండగా నిలబడ్డారు. అన్యాయాన్ని నిలదీశారు. మీరు మా నాయకులను ఇబ్బంది పెట్టాలన్న ఆలోచన తప్ప ఇంకా ఏమైనా జరిగిందా? మీరు కొండలు తొవ్వి ఎలుకులనైనా పట్టారా? మీరే అబాసు పాలైయ్యారు ఈ విషయాన్ని వదిలేసి సంబంధం లేని ఏదో ఒకటి బురద చల్లాలని తప్పా వేరొకటి లేదని ఇప్పటికైనా మీరు మారండి, సర్వేపల్లి అభివృద్ధి పై దృష్టి పెట్టండని వాకాటి శ్రీనివాసులు రెడ్డి హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి సీనియర్ నాయకులు మద్దిరెడ్డి రమణా రెడ్డి, కోనం బ్రహ్మయ్య, తెనాలి నిర్మలమ్మ, ముదిగేడు రమణారెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెండు బైకులు ఢీ ఒకరు మృతి;ఇద్దరికి గాయాలు



**కలిగిరి, శెప్టంబర్04, ప్రభాతవార్త;** మండల కేంద్రమైన కలిగిరి సమీపాన రెండు భైకులు ఢీకొన్న సంఘటనలో ఒకరు మృతిచెందగా మరోఇద్దరు గాయాల పాలై ఆసుపత్రిలో శిక్తి పొందుతున్నారు. ప్రత్యక్ష సాక్షులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం నెల్లూరు జిల్లా నెల్లూరు రూరల్ ఎల్లంటికి చెందిన పాదర్తి సుదాకర్(42) అనేవ్యక్తి కలిగిరి మండలం క్రిష్ణారెడ్డిపాళెంనుండి బైక్‌పైతన స్వగ్రామానికి వెళ్తున్నాడు. అదేసమయంలో కలిగిరి మండలం వెలగపడుకు చెందిన గుత్తి రవీంద్ర, సోకల దర్గా బాబు మరోబైక్‌పై కలిగిరికి వస్తున్నారు. ఈక్రమంలో రెండు వాహనాలు కలిగిరి పొగాకు బోర్డు వద్ద ఎదురెదురుగా ఢీకొనడంతో సుదాకర్ అక్కడ కక్కడే మృతి చెందాడు. గాయపడిన ఇద్దరినీ కలిగిరిలోని వైద్యశాలకు తరలించి పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

## ఇసుక తరలింపుతో ప్రజలకు శాపం

**నెల్లూరు, సెప్టెంబర్ 4, (ప్రభాతవార్త- వైద్యం :** బుడమేరు వాగులో వైసీపీ నేతలు వెల్లంపల్లి శ్రీనివాస్, అవినాష్‌లు ఈసుకొని తరలించేసి జగన్ భారతీయులకు మనల్ని దోచిపెట్టారని జగన్ చేసిన పాపాలే నేడు విజయవాడ ప్రజలకు శాపంగా మారిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆరోపించారు. బుధవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో శ్రీనివాస్‌రెడ్డి విలేకర్ల సమావేశం నిర్వహించి మాట్లాడారు. వరద బాధితుల పట్ల జగన్‌మోహన్‌రెడ్డికి ప్రేమ, అభిమానం ఉంటే.. సీఎం చంద్రబాబునాయుడుకు పోటీగా సహాయక చర్యల్లో పాల్గొనాలని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి సవాల్ విసిరారు. ఐదేళ్ళ సీఎంగా పని చేసిన జగన్‌మోహన్‌రెడ్డి విపత్కర పరిస్థితుల్లో బురద రాజకీయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్‌మోహన్‌రెడ్డి చేసిన పాపమే విజయవాడ ప్రజలకు శాపంగా మారిందని, ఇసుక తవ్వకాలు, కాలువల ఆక్రమణలతో విజయవాడని జగన్ నాశనం చేశారంటూ ధ్వజమెత్తారు. ఇసుక అక్రమ రవాణా డబ్బు జగన్‌కు భారతికి మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ అందించే వాడు అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. నెల్లూరులోని ఎన్టీఆర్ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. బుడమేరు వాగుకు కట్ట ఉంటాయని.. జగన్ వ్యాఖ్యానించడం ఆయన అజ్ఞానానికి నిదర్శనం అంటూ ఎద్దేవ చేశారు. జగన్‌మోహన్‌రెడ్డికి వాగుకు, నదికి తేడా తెలియదంటూ కామెంట్ చేశారు. 74 ఏళ్ళ వయసులో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పగలు రాత్రి తేడా తెలియకుండా వరద సహాయక చర్యల్లో పాల్గొంటుంటే మాజీ ముఖ్యమంత్రి సువ్వేం చేశావ్ చెప్పాలంటే ఆయన ప్రశ్నించారు. తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని లక్షల కోట్లు సంపాదించిన జగన్‌మోహన్‌రెడ్డి వరద బాధితులకు కేవలం కోటి రూపాయలే ఇవ్వడం సిగ్గుచేటని అన్నారు. నడుము లోతు నీటిలో జేసీబీలో తిరుగుతూ చంద్రబాబు వరద బాధితులను ఆదుకుంటూ నిలుస్తున్నారని గుర్తు చేశారు. డిసిఎమ్ ఉప్పెనలో మండలి వెంకటకృష్ణారావు తరువాత అంతమంది జనాలను ఆదుకున్న ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు అంటూ ఆయన అభిప్రాయపడ్డారు. బురద రాజకీయాలు చేసేందుకే జగన్‌మోహన్‌రెడ్డి విజయవాడ వెళ్లారని, ప్రజలకు సాయం చేయకుండా విషం చిమ్ముతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ప్రభుత్వంలో వరదలు వస్తే ఆయన హెలికాప్టర్‌లో ఏరియల్ సర్వే చేశారన్నారు. సీఎం చంద్రబాబు గురించి అవతల్తు ఆలోచనలు చేస్తే జగన్‌కు ప్రజలే బుద్ధి చెబుతారంటూ ఆయన హెచ్చరించారు. విజయవాడ వరద బాధితుల సహాయార్థం తన కుటుంబం తరుపున 10 లక్షల లోపు ఆర్థిక సాయా న్ని ప్రకటిస్తున్నట్లు కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి స్పష్టం చేశారు. బాలయ్య బాబు ఆశీస్సులతో ఆర్థిక సాయా న్ని చంద్రబాబుకి అందజేస్తున్నట్లు వెల్లడించారు. విజయవాడ ప్రజల కోసం మనసున్న దాతలు ముందుకు రావాలని, విరివిగా ఆర్థిక సాయం ప్రకటించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మీడియా సమావేశంలో మాజీ కార్పొరేటర్ ఉచ్చి భువనేశ్వర్ ప్రసాద్, పిట్టి సత్యనాగేశ్వరరావు, జహీర్, కువ్వారపు బాలాజీ, ముఖ్య నేతలు అంచూరి శ్రీనివాసులు నాయుడు, పసుపులేటి మల్లిఖార్జున్, తంబి సుజన్, మహేంద్రరెడ్డి, ఆజయ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ, ఉద్యానవన సహాయకులకు శిక్షణ కార్యక్రమం



**పొదలకూరు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** పొదలకూరు సబ్ డివిజన్ పరిధిలోని పొదలకూరు, చేజర్ల, కలువాయి, రాపూరు, మనుబోలు మండలాల పరిధిలోని గ్రామ వ్యవసాయ, గ్రామ ఉద్యానవన సహాయకులకు, ఎంపిఈఓలకు వ్యవసాయ పరిశోధన స్థానం పొదలకూరు నందు బుధవారం శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ డి. మాలకొండయ్య, అడిషనల్ డిపిఓ మునిరత్నం ప్రకృతి వ్యవసాయం, పిఎండిఎస్, నవధాన్యాలు కిట్ల గురించి, వాటి వలన కలిగే ప్రయోజనాలు గురించి తెలిపారు. ఏపిఎంఐపి ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసులు, బిందు స్ప్రిక్లర్లు రిజిస్ట్రేషన్ గురించి ఉపాధి హామీ పథకం ద్వారా రైతులకు అందుబాటులో ఉన్న పథకాలు గురించి తెలిపారు. జిల్లా ఉద్యానశాఖ అధికారి సుబ్బారెడ్డి ఈ పంట, ఈకేవైసి, ఉద్యాన శాఖ ద్వారా రైతులకు అందుబాటులో ఉన్న పథకాలు గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధనా శాస్త్రవేత్తలు ప్రసన్న రాజేష్, సురేఖ, హసీనా, జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి, వ్యవసాయ సహాయ సంచాలకులు ఎ. నర్సోజీరావు, శివనాయక్, మండల వ్యవసాయ అధికారులు వాసు, శశిధర్, ప్రతాప్, సోమసుందర్, జహీద్, శ్రీదేవి, ఎం. శేష, బిధుల, జిల్లా వనరుల కేంద్రం నుంచి లక్ష్మి మాధవి, ఎఈఓ, విఎఎ, విహెచ్ఎ, ఎంపిఈఓలు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం తప్పనిసరి



**కోవూరు , సెప్టెంబర్ 4ప్రభాతవార్త :** గర్భవతులు , బాలింతలు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోకపోతే కాన్పు కష్టమయ్యే పరిస్థితి వస్తుందని కోవూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో జ్యోతి తెలిపారు. కోవూరు మండలం లేగుంటపాడు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం పౌష్టికాహార వారోత్సవాల సందర్భంగా గర్భవతులకు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో లభించే ఆకుకూరలు, పండ్లు, పాలు, ఎక్కువగా తీసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం ద్వారా అంగన్‌వాడీ కేంద్రంలో లభించే పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. ముఖ్యంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఆట, పాటలతో కూడిన విద్యను అందించడమే కాకుండా వారికి బలవర్ధకమైన పౌష్టికాహారం కూడా అందజేస్తున్నామన్నారు. గ్రామ సర్పంచ్ రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో ఉన్న తల్లులు, అంగన్‌వాడీ కేంద్రాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం గర్భవతులకు సీమంతం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రమీలా, అంగన్‌వాడీ కార్యకర్త భవాని, ఏఎన్ఎం కళావతి, ఎంఎల్‌హెచ్‌పీవో ప్రవంతి, తదితరులు ఉన్నారు.

## ఓటరు నమోదు కార్యక్రమం వేగవంతం కావాలి



**కోవూరు , సెప్టెంబర్ 4ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రస్తుతం జరుగుతున్న ఓటరు నమోదు కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేసేలా బూత్ లెవల్ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని తహసీల్దార్ నిర్మలానందబాబా అన్నారు. కోవూరులోని సంఘమిత్ర కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన బీఎల్‌వోలతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఎల్‌వో వారి వారి పరిధిలో ఉన్న ప్రతి ఇంటిని తప్పనిసరిగా పరిశీలించాల్సి న అవసరం ఉందన్నారు. అదేవిధంగా ఒక ప్రత్యేక రిజిస్టర్‌ను ఏర్పాటు చేసుకుని వివరాలను పూర్తిస్థాయిలో నమోదు చేసుకోవాలన్నారు. ఎవరైనా కొత్త ఓటుకు నమోదు చేసుకోవాలంటే వారికి కూడా తగు సమాచారం అందించాలన్నారు. సెప్టెంబర్ నెలాఖరు లోగా ఈ కార్యక్రమం పూర్తయ్యేలా బీఎల్‌వోలు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఇలియాజ్, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ రవి, తదితరులు ఉన్నారు.

## స్మశాన వాటిక స్థల పరిశీలన



**కోవూరు , సెప్టెంబర్ 4ప్రభాతవార్త :** కోవూరు మండలం గుమ్మలదిబ్బ గ్రామంలోని కాలనీలో స్మశాన స్థలం ఏర్పాటుకు ఆ ప్రాంత ముస్లింలు వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు తహసీల్దార్ నిర్మలానందబాబా, సర్వేయర్ శ్రీనివాసులురెడ్డితో కలిసి ఆ ప్రాంతంలో అనువైన స్థలాన్ని పరిశీలన చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ఆ ప్రాంత గ్రామస్తులతో ఈ విషయమై చర్చించారు. ఎవరికి ఇబ్బందులు కలగకుండా ఈ స్మశాన వాటిక స్థలాన్ని ఏర్పాటు చేయాలని గుమ్మలదిబ్బ గ్రామానికి చెందిన పలువురు కూటమి నేతలు తహసీల్దార్‌కు విన్నవించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారి, విలేజ్ అసిస్టెంట్, తదితరులు ఉన్నారు.

## ఇద్దరు మోటార్ దొంగల అరెస్టు

### - రూ. 5 లక్షల పైగా విలువ చేసే మోటార్లు, కాపర్లు స్వాధీనం



**కోవూరు , సెప్టెంబర్ 4ప్రభాతవార్త :** చెడు వ్యసనాలకు బానిసలై జల్సాలకు అలవాటు పడ్డ ఇద్దరు యువకులు రైతుల పొలాల్లో ఉన్న నీటి మోటార్లను, ట్రాన్స్‌ఫార్మర్లను దొంగిలించి అందులో ఉన్న రాగిని అమ్ముకుంటూ విలాసంగా తిరిగే వారని, ఈ నేపథ్యంలో బుధవారం కోవూరులోని టాటా షోరూమ్ సమీపంలో ఇందుకూరుపేట మండలం పున్నూరు గ్రామానికి చెందిర ఈగూరు రాజేష్, బద్దిపూడి శ్యామ్ సుందర్‌లను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి 12 మోటార్లు, కాపర్ వైర్ , ఆటోతో సహా అరెస్టు చేసినట్లు కోవూరు సీఐ సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు సర్కిల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఇందుకూరుపేట మండలం పున్నూరు గ్రామానికి చెందిన ఇద్దరు మిత్రులు రాజేష్, శ్యామ్ సుందర్‌లు ఆటో నడుపుకుని జీవనం సాగిస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో వీరిరువురు చెడు వ్యసనాలకు బానిసలుగా మారి రైతుల పొలాల్లో ఉన్న మోటార్లను, ట్రాన్స్‌ఫార్మర్లను దొంగిలించి వాటిని పగలకొట్టి అందులో ఉన్న రాగి అమ్ముకుని జల్సాలకు అటవాటు పడ్డారన్నారు. ఈ నేపథ్యంలో రైతులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ దొంగలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ మేరకు బుధవారం వారిరువురిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి సుమారు రూ.5 లక్షలు విలువ చేసే 12 మోటార్లు, 20 కేజీల రాగి, ఒక ఆటోతో సహా స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. వీరిని అరెస్టు చేయడంలో ప్రతిభ చూపిన కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్, హెడ్ కానిస్టేబుల్ రషీద్, కానిస్టేబుల్ వేణు, సునీల్‌లకు రివార్డుల కొరకు జిల్లా ఎస్పీకి తెలియజేయడం జరిగిందన్నారు.

## అధ్యాపకుల చొరవ స్ఫూర్తిదాయకం



**కోవూరు , సెప్టెంబర్ 4ప్రభాతవార్త :** ప్రభుత్వ కళాశాలలో చదువుతూ మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ , అధ్యాపకులు ప్రత్యేకంగా చొరవ తీసుకుని వారికి నగదు ప్రోత్సాహక బహుమతి అందజేయడం ఇతరులకు స్ఫూర్తిదాయక మని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎల్‌సీ రమణారెడ్డి తెలిపారు. కోవూరు టీఎన్‌సీ కళాశాలలో బుధవారం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడా లేని విధంగా కోవూరులోని ఈ కళాశాలలో ప్రిన్సిపాల్ , అధ్యాపకులు ఇటువంటి మంచి సామాజిక సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు. ఇందుకు వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. ఇదే కళాశాలలో చదివి అమరావతి విప్ యూనివర్శిటీలో ఉచితంగా సీటు సాధించిన జి. గౌరీకి రూ. 20 వేలు నగదు బహుమతి, రూ. 3 వేలు విలువ చేసే ట్రాలీ, రూ. 2 వేలు విలువ చేసే బ్యాగ్‌ను పంపిణీ చేశారు. అదేవిధంగా గత ఏడాది ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించిన ఎస్‌కే దిల్షద్ అనే విద్యార్థినికి లైబ్రరీ అధ్యాపకులు డి. విజయలక్ష్మి రూ. 2 వేలు నగదు బహుమతి అందజేశారు. అదేవిధంగా కెమిస్ట్రీలో నూరుశాతం ఫలితాలు సాధించిన 13 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 2 వేలు చొప్పున నగదు ప్రోత్సాహక బహుమతులు కెమిస్ట్రీ అధ్యాపకులు శ్రీధర్‌రావు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, అధ్యాపకులు , నాన్ టీచింగ్ స్టాఫ్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

## పౌష్టికాహారం తీసుకోకపోతే రక్తహీనత



**కోవూరు , సెప్టెంబర్ 4ప్రభాతవార్త :** కోవూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని సత్రం వీధి ప్రాంతంలో బుధవారం పౌష్టికాహార మాసోత్సవాల సందర్భంగా గర్భవతులకు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భవతులు పౌష్టికాహారాన్ని సమపాళ్లలో తీసుకోకపోవడం వలన రక్తహీనత ఏర్పడి కాన్పు కూడా కష్టమయ్యే పరిస్థితి వస్తుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి గర్భవతి తప్పనిసరిగా పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా తక్కువ ఖర్చుతో అంగన్‌వాడీ కేంద్రంలో తయారు చేసే పౌష్టికాహారాన్ని గర్భవతులకు , బాలింతలకు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త బిందు, ఏఎన్ఎం గాయత్రి, ఆశా, ఆయాలు ఉన్నారు.

## 36 వేల పెరల్స్‌తో కదిలే గణపతి



**కోవూరు , సెప్టెంబర్ 4ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు గ్రామ పంచాయతీ పరిధిలోని మిక్స్‌డ్ కాలనీలో ఠాగూర్ బృందం సభ్యులు ప్రతి సంవత్సరం ఏదొక నూతన వరవడికి శ్రీకారం చుట్టి గ్రామస్తుల మన్ననలు పొందుతున్నారు. ప్రతి సంవత్సరం వినాయక చవితి పర్వదినం పురస్కరించుకుని ఈ బృందం సభ్యులు ఈ ఉత్సవాలను పురస్కరించుకుని 36 వేల పెరల్స్‌తో 13 అడుగుల కదిలే గణపతి విగ్రహాన్ని తయారు చేసి గ్రామస్తుల మన్ననలు పొందారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు ఈ విగ్రహాన్ని చూసేందుకు రావడం విశేషం.

## వైభవంగా జరుగుతున్న ఉత్సవాలు



**కోవూరు , సెప్టెంబర్ 4ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో నవరాత్రి మహోత్సవాలు అంగనరంగ వైభవంగా సాగుతున్నాయి. ఈ ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయాన్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారు. బుధవారం ప్రాతకాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు పరా ంకుశం రాఘవాచార్యులు, శ్రీకాం తాచార్యుల ఆధ్వర్యంలో రుద్రాభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా, కన్నులపండువగా నిర్వహిం చారు. అనంతరం పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను వైభవంగా చేపట్టారు. బుధవారం ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా పడుగుపాడు గ్రామానికి చెందిన నరాలశెట్టి రఘురామయ్య, కుటుంబ సభ్యులు వ్యవహరించారు.

## మున్సిపల్ పాఠశాలను సందర్శించిన ఎంఇవో గోవిందయ్య



**కావలి రూరల్, సెప్టెంబరు 4 ప్రభాతవార్త :** కావలి మున్సిపాల్టీ పరిధిలోని వైకుంఠపురం మున్సిపల్ ప్రాథమిక పాఠశాలను బుధవారం కావలి మండల విద్యాశాఖాధికారి బండి గోవిందయ్య సందర్శించా రు.ఉపాధ్యాయుల బోధన, విద్యార్థుల సామర్ధ్యా లను పరిశీలించారు. విద్యార్థుల వర్క్‌బుక్‌లను కూడా పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజన వంటశాలను పరిశీలించి చేస్తున్న వంటను చూశారు. విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలని తెలిపారు.

## పాఠశాలల అభివృద్ధి కొరకు కృషి చేయాలి



**కావలి రూరల్, సెప్టెంబరు 4 ప్రభాతవార్త :** పాఠశాలల అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కావలి ఎంపిడివో ఎస్.శ్రీధర్‌బాబు తెలిపారు. కావలి ఎంపిడివో కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం కావలి మండల విద్యాశాఖాధికారులు బి.గోవిందయ్య, సి.హెచ్. వెంకట సుబ్బయ్యల ఆధ్వర్యంలో కావలి మండల పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలకు సంబంధించిన ప్రధానోపాధ్యాయులు, గ్రామ వార్డు సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లకు, పాఠశాలల విద్యా కమిటీ చైర్మన్లకు, వైస్ చైర్మన్లకు పాఠశాలల అభివృద్ధి కొరకు చేయాల్సిన అంశాలు, ఎండియం, మన బడి-మన భవిష్యత్, ఆర్వో ప్లాంట్స్, శానిటరీకి సంబంధించిన విధులు గురించి ఎంపిడివో, మండల విద్యాశాఖాధికారులు తెలియజేశారు.

## వరదబాధితులకు జలదంకి కూటమి సాయం



**జలదంకి. సెప్టంబర్4, ప్రభాతవార్తః** ఘోరమైన విపత్తు కారణంగ సర్వం కోల్పోయిన వరద భాధితులకు తమ వంతు సాయమందించేందుకు జలదంకి ఎన్‌డిఎ కూటమి నేతలు నడుంబిగించారు. ఉదయగిరి శాసన సభ్యులు కాకర్ల సురేష్ ఆదేశానుసారం నాయకులు విజయవాడకుబియ్యం తరలించేందుకు చర్యలు తీసుకున్నారు. ఈక్రమంలో మూడు టన్నుల బియ్యాన్ని బ్యాగులలో నింపి వాహనంలో పంపించారు. బుధవారం సాయంత్రం నేతలు పులిగుంట మధురెడ్డి, పూనూరు రామకృష్ణారెడ్డి, మునగాల తిరుమలరెడ్డి, గంటా అశోక్, నిమ్మలపల్లి రామచైతన్య తదితరులు చర్యలు చేపట్టారు. ఈసందర్భంగ వారు మాట్లాడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌బాబు ముంపు బాదితులకోసం నిరంతరం శ్రమిస్తు సహాయక చర్యల్ని పకడ్బందీగ అమలు చేసేవిదంగ చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. ఈక్రమంలోనే ఉదయగిరి ఎంఎల్ఎ కాకర్ల సిఎం ఆదేశాలమేరకు సహాయక చర్యల్ని పర్యవేక్షిస్తు, ముంపు బాధితులకు ఆహారాన్ని అందజేస్తు, జరిగిన నష్టాన్ని పరిశీలిస్తున్నారని వివరించారు. పార్టీ ఆదేశానుసారం తాముసైతం అంటు ముందుకు రావడంజరిగిందని తెలిపారు. మానవతా వాదులందరు బాధితులను ఆదుకునేందుకు కంకణ బద్దులు కావాలని పిలుపునిచ్చారు.

## పౌష్టికాహారంతోనే..సంపూర్ణ ఆరోగ్యం



**గోనుపల్లి(రాపూరు), సెప్టంబరు4ప్రభాతవార్త :** మంచి పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని గోనుపల్లి సెక్టార్ అంగన్‌వాడీ సూపర్‌వైజర్‌రాజ్యలక్ష్మి తెలిపారు. పోష్టికాహార మసోత్సవాలలో బాగంగా గోనుపల్లి లోని బిసి కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో బుదవారంగర్భవతులకు, బాలింతకు పౌష్టికాహర విశిష్ట తను ఆమె తెలియచెప్పారు. అంగన్ వాడీ కేంద్రాలలో పంపిణీ చేసేపౌష్టికాహరాన్ని ప్రతి ఒక్కరు తీసు కోని సంపూర్ణ ఆరోగ్యం పోందాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి కాలనీఅంగన్‌వాడీ కేంద్రం కార్యకర్త, గర్భవతులు, బాలింతలు పాల్గోన్నారు. ఈ సందర్బంగా విద్యార్థులకు అక్షరాబ్యాసం నిర్వహించారు.

## బద్దెవోలులో పోషణ మహా కార్యక్రమం



**మనుబోలు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** మండలంలోని బద్దెవోలు-2, బద్దెవోలు పల్లిపాలెం అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ మహ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సీహెచ్ రమణమ్మ గర్భవతులకు, బాలింతలకు, తల్లులకు కిషోర్ బాలికలకు పౌష్టికాహారం గురించి చెప్పారు. అలాగే రక్తహీనత, వ్యక్తిగత పరిశుభ్రత, పిల్లల పరిశుభ్రత గురించి వివరించారు. 3 నుంచి 6 సంవత్సరాల పిల్లలను అంగన్‌వాడీ బడికి పంపాలని ప్రీ స్కూల్ మెటీరియల్ గురించి వివరించడం జరుగుతుందని సూపర్‌వైజర్ రవణమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం చంద్రకళ, ఆశా, సుందరమ్మ, అంగన్‌వాడీ టీచర్లు ఉమా, రాధ, రమణమ్మ, వెంకటరమణమ్మ, సుబ్బమ్మ, దొరసానమ్మ, సంపూర్ణమ్మ, ముత్యాలమ్మ, కల్పన తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితిని పర్యావరణ రహితంగా జరుపుకోవాలి



**కావలి రూరల్, సెప్టెంబరు 4 ప్రభాతవార్త :** వినాయక చవితి పర్వదినాన్ని పర్యావరణ రహితంగా జరుపుకోవాలని కావలి పట్టణ జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడారు. ప్రతి ఏడాది గణపతి నవరాత్రులను అత్యంత వేడుకగా జరుపుకునే ప్రజలు వీధివీధి కూడళ్లలో అతి భారీ వినాయక విగ్రహాలను పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టర్ ఆఫ్ పారిస్, ఇతర హానికర రసాయనాలు కలిపిన విగ్రహాలను పోటీగా ఏర్పాటు చేసుకుంటారని తెలిపారు. ఈ వేడుకలను 5 నుండి 9 రోజులు దాకా కమిటీలుగా ఏర్పడి కోలాహలంగా జరుపుకుంటారని తెలిపారు. ఈ విగ్రహాల వల్ల కీడు కలిగించే వివిధ రసాయనాలతో తయారు చేయడంతో మనం పీల్చే ప్రాణ వాయువు, ఆక్సిజన్‌లను కలుషితం చేసే ప్రమాదం వుందని తెలిపారు. విగ్రహాలు తాకినప్పుడు, నిమర్జనం చేసే నదులు, బావులు, చెరువులు చివరకు సముద్రంతో సహా విషతుల్యం అవుతుందని తెలిపారు. భక్తి కన్నా ప్రాణం మిన్న అని ప్రాణం మీదకు తెచ్చుకునే పద్ధతులు మానివేయాలని కోరారు. వినాయక చవితి పూజలకు పర్యావరణం కలిగించే మట్టి వినాయక ప్రతిమలను తెచ్చుకుని పూజలు చేసుకోవాలని తెలిపారు. పూజల్లో ప్లాస్టిక్ వస్తువులు, కవర్లను వాడవద్దని తెలిపారు. ప్లాస్టిక్ కవర్లలో ప్రసాదాలను వేయవద్దని తెలిపారు. ఈ వేడుకల్లో టపాకాయలు, ఔట్లను ఇష్టారీతిన వాడి శబ్ద కాలుష్యాన్ని కలిగించవద్దని తెలిపారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా చూడాలని తెలిపారు. సాయంత్రం వేళలలో ప్రదర్శించే సాంస్కృతిక కార్యక్రమాలలో సినీ రికార్డింగ్ డాన్సులు, అశ్లీల డాన్సులు లేకుండా ఉత్సవ కమిటీలు చూడాలన్నారు. మద్యం సేవించి నిమర్జనం నాడు పాల్గొనకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

## తప్పు చేసిన అధికారుల్ని శిక్షించాలి...గిరిజన ఉద్యోగస్తుడ్ని బలి చేయడం తగదు !యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.సి.పెంచలయ్య



**కావలి, సెప్టెంబరు 4 ప్రభాతవార్త :** కావలి తహశీల్దార్ కార్యాలయంలో ఆఫీస్ సబార్డినేట్‌గా పనిచేస్తున్న గిరిజన ఉద్యోగస్తుడు చలంచర్ల సాయిబాబాను వేధించడం తగదని, తప్పు చేసిన అధికారుల్ని శిక్షించాలని యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.సి.పెంచలయ్య హెచ్చరిస్తూ డిమాండ్ చేశారు. కావలి పట్టణ రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బాధిత కుటుంబ సభ్యులతో రాష్ట్ర అధ్యక్షులు కె.సి.పెంచలయ్య మాట్లాడారు. కార్యాలయ సబార్డినేట్‌గా పనిచేస్తున్న గిరిజన ఉద్యోగి చలంచర్ల సాయిబాబా పదవీ విరమణ విషయంలో అధికారులు తప్పులు చేశారన్నారు. దీన్ని నుంచి తప్పించుకునేందుకు సాయిబాబాను బలి చేసేందుకు అధికారులు కుట్రలు పన్నుతున్నారని ఈ సంఘటనపై సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. న్యాయం చేయకపోతే ఈ నెల 9వ తేది నుంచి సాయిబాబా కుటుంబ సభ్యులు రిలేనిరాహార దీక్ష చేస్తారన్నారు. వారికి మద్దతుగా యానాదుల సంక్షేమ సంఘం వుంటుందన్నారు. సాయిబాబాకు సంబంధించిన ఎస్ఆర్ ఎస్టాబ్లిష్‌మెంట్ క్లర్క్ ఆధీనంలో వుంటుందన్నారు. ఈ ఎస్ఆర్‌లో ఇతరులు దిద్దేందుకు ఎటువంటి అవకాశం లేదన్నారు. అలాగే డ్రాయింగ్ ఆఫీసర్ జీతాల బిల్లు ఎలా పెట్టాడని ఆయన ప్రశ్నించారు. సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోకుండా గిరిజన ఉద్యోగి సాయిబాబాపై కేసు పెట్టడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. దీని వెనుక లక్షలాది రూపాయలు చేతులు మారినట్లు ఆయన ఆరోపించారు. ఈ విషయంపై సమగ్ర న్యాయ విచారణ జరిపి బాధ్యులందరిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అలాకాని పక్షంలో కావలి ఆర్డీవో కార్యాలయాన్ని ముట్టడించేందుకు కూడా వెనుకాడేది లేదని హెచ్చరికలు చేశారు. ఈ విషయంపై గత కొద్ది రోజుల క్రితం యానాదుల సంక్షేమ సంఘం ద్వారా ఆర్డీవోను కలిసి ప్రశ్నించడం జరిగిందన్నారు. కార్యాలయానికి రావద్దని ఆయన చెప్పడం ఏమిటన్నారు. సాయిబాబాకు సంబంధించిన ఇంక్రిమెంట్లు, రావాల్సి న బకాయిలు వెంటనే చెల్లించి పెట్టిన తప్పుడు కేసుల్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బాధితుడు చలంచర్ల సాయిబాబా, ఆయన సతీమణి, కావలి మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ చలంచర్ల దేవసేనలు జరిగిన విషయంపై మాట్లాడారు. తమ తప్పు ఏమి లేదని తెలిపారు. మాకు న్యాయం చేయకపోతే ఆత్మహత్యలే శరణ్యమంటూ హెచ్చరించారు. ఈ సమావేశంలో యానాదుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మానికల మురళి, ప్రధాన కార్యదర్శి మాకాని రవీంద్రబాబు, మహిళా అధ్యక్షురాలు చెంబేటి ఉష, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శులు తిరివీధి సతీష్‌చంద్ర, చలంచర్ల కలుగోలమ్మ, కత్తి ఆదిశేషయ్య తదితరులు పాల్గొని మాట్లాడారు.

## జొన్నవాడ కామాక్షితాయి హుండి లెక్కింపు



**బుచ్చి సెప్టెంబర్ 4 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి సన్నిధిలో బుధవారం హుండి లెక్కింపు నిర్వహించారు. దేవాదాయశాఖ అధికారులు, దేవస్థాన కార్యనిర్వహణాధికారి సమక్షంలో హుండిలు తెరచి భక్తులు శ్రీవార్లకు సమర్పించిన కానుకలను లెక్కించారు. జూన్ 15 నుండి సెప్టెంబర్ 4 వ తేది వరకు 82 రోజులకు గాను శ్రీవార్ల ప్రధాన ఆలయ హుండిల ద్వారా ఆదాయం 46.17.092 ,అన్నదానం హుండిలకు 1,92,152 శ్రీవార్ల హుండి తెలిపారు. బంగారు వస్తువలు 164 గ్రాములు, వెండి వస్తువులు 249 గ్రాములు,యూఎస్ఏ డాలర్లు 260,ఇంగ్లాండ్ సౌండ్స్ 30 మలేషియా రింగ్ ఇట్ 1 సమర్పించారు. ఈకార్యక్రమంలో జిల్లా దేవాదాయశాఖ అధికారి జంజనం శ్రీనివాసరావు, ఇనస్పెక్టర్ దేవాదాయశాఖ, ఎం.సుధీర్ ,దేవాస్థాన చైర్మన్ మావూలూరు శ్రీనివాసులురెడ్డి, దేవస్థాన సహాయ కమీషనర్ కార్యనిర్వహణాధికారి ఆర్వభూమి వెంకట శ్రీనివాసులరెడ్డి,పాలక మండలి సభ్యులు ఇన్నమూరి త్రిసన్నలక్ష్మీ, , నవాబు పేట గ్రూప్ దేవస్థానంలు కార్యనిర్వహణాధికారి పి.శ్రీనివాసులు, స్థానిక ఏపిజిబ్యాంకు అధికారులు, ఆలయ సిబ్బంది మరియు విద్యాసాగర్,కృష్ణా, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా రిటైర్డ్ ఉద్యోగులు,రెవిన్యూ అధికారులు ,భక్తులు తదితరులు పాల్గోన్నారు.

## ఇస్కకపాళెంలో పౌష్టికాహార మాసోత్సవాలు

**బుచ్చి సెప్టెంబర్ 4 ప్రభాతవార్త** మండలంలోని ఇస్కపాళెం పంచాయితీలో పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం సూపర్ ఉమా ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్బంగా తల్లుకు శ్రీమంతం చేశారు. సూపర్ వైజర్ ఉమా మాట్లాడుతు ప్రభుత్వం గర్బవతుల కోసం,తల్లి బిడ్డలకోసం ఐసిడిఎస్ శాఖ ద్వారా ఎంతో విలువైన పౌష్టికాహారం అందజేస్తుందని ఆమె తెలిపారు. పౌష్టికాహారం తీసుకోవడం వల్ల మందు వాడకం తగ్గించుకోవచ్చు.ఎక్కువ పండ్లు,ఆకుకూరలు తినాలని ఆమె సూచించారు. దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. అలాగా బాలామృతం కూడా ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. అంగన్‌వాడీ కార్యకర్తలు ఎప్పటికప్పుడు తల్లులను,బిడ్డలను పర్యవేక్షిస్తుంటారని ఆమె చెప్పారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, తల్లులు,గర్బవతులు పాల్గోన్నారు.



## ప్రతి ఇంటిలో బీజేపీ సభ్యుడు ఉండాలి



**నెల్లూరు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త- వైద్యం** ప్రతి ఇంటిలో బీజేపీ సభ్యుడు ఉండేలా నాయకులు, కార్య కర్తలు ఆ దిశగా పని చేయాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోదీ రెండో తారీకు బీజేపీ సభ్యత్వం తీసుకోవడం జరిగిందని, ఇప్పుడు దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో, జిల్లాల్లో జరుగుతుందని ఆయన అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కోటి మందిని బీజేపీ లో సభ్యత్వం తీసుకొనే విధంగా, రాష్ట్రంలో 46,289 బూత్‌లు ఉన్నాయని, ప్రతి బూత్‌కి 200 సభ్యత్వం చేసే విధంగా నాయకులు, కార్యకర్తలు పని చేయాలని ఆయన కోరారు. గతంలో బీజేపీ సభ్యత్వ నమోదు చేయడం వల్ల 3 ఎంపీలు, 8 మంది ఎమ్మెల్యేలు గెలిపించుకోగలిగామని అదే విధంగా ప్రతి ఒక్కరూ బీజేపీ రాష్ట్ర పార్టీ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్‌కు 8800002024 మిస్డ్ కాల్ ఇచ్చి ప్రతి ఒక్కరూ కూడా బీజేపీ సభ్యత్వం తీసుకోవాలని ఆయన అభ్యర్థించారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు వంశీధర్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ కూడా కలిసి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసే విధంగా పని చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి, జిల్లా ఉపాధ్యక్షులు ఎన్సీ పెంచలయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శులు యరబోలు రాజేష్, గద్దం విజయ్ కుమార్, యశ్వంత్ సింగ్, జిల్లా కార్యదర్శులు పరుశురాం, దాసరి ప్రసాద్, చిలకా ప్రవీణ్‌కుమార్, బీజేవైఎం ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు బాలకృష్ణ, సుబ్బారావు, బీజేవైఎం నాయకులు అశోక్ నాయుడు, శ్రీనాథ్ రెడ్డి, భరత్, లెక్కల రాజేశేఖర్‌రెడ్డి, స్టేట్ లీగల్ సెల్ నెంబర్ దాసరి రాజేంద్ర ప్రసాద్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గిరి కుమార్ గౌడ్, ఫణి రాజు, రాములు, సుధీర్, వెంకటేశ్వర్లు, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మట్టి గణపతులను పూజించండి పర్యావరణాన్ని కాపాడండి

**ముత్తుకూరు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త** మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని ఆదాని కృష్ణపట్నం పోర్టు సిఈవో జిజెరావు పేర్కొన్నారు. వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పోర్టులో బుధవారం 1500 మట్టి గణపతి విగ్రహాలను ఉద్యోగులు కార్మికులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి వేడుకల్లో పర్యావరణానికి హాని కలగకుండా వేడుకలను నిర్వహించుకోవాలని ఉద్యోగులను కోరారు. అందులో భాగంగానే ఆదాని కృష్ణపట్నం పోర్టు ఈహెచ్ఎస్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుని పూజించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేసే విధంగా అవగాహన కల్పించాలని కోరారు. పిఓపి వినాయక విగ్రహాలను నీటిలో నిమజ్జనం చేయడం వలన నీరు కలుషితం అవుతుందని అలా కాకుండా మట్టి విగ్రహాలను పూజించడం వలన ఎటువంటి హాని ఉండదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఓఓ రాజన్ బాబు, ఈహెచ్ఎస్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ జ్యోతి, జి. వేణుగోపాల్, గణేష్ శర్మ, వేణుగోపాల్ రెడ్డి, మృత్యుంజయ రామ్, ఈహెచ్ఎస్ టీం, వివిధ విభాగాల హెచ్ఓడిలు పోర్టు ఉద్యోగులు కార్మికులు పాల్గొన్నారు.



## అదాని వరల్డ్ స్కూల్‌కి ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ అవార్డు 2024

**ముత్తుకూరు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త** అదాని వరల్డ్ స్కూల్ 2024 విద్యా సంవత్సరంకి గాను అరుదైన ఎడ్యుకేషనల్ ఎక్సలెన్స్ అవార్డు -2024కి ఎంపిక అయ్యిందని బుధవారం అదాని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ సిరియాల ఒక ప్ర కటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా పాఠశాలలో సృజనాత్మకతో కూడిన విద్యా విధానంతో విద్యార్థులకు విద్యాబోధన జరుగుతోందని, విద్యార్థి అవగాహన స్థాయిని దృష్టిలో ఉంచి ప్రణాళికతో కూడిన విద్యను అందిస్తున్నామని చెప్పారు. అలాగే ఆధునిక ల్యాబ్ సౌకర్యంతో విద్యార్థులలో ఆలోచన పెంపొందించే దిశలో ప్రయోగాత్మక విద్యను అందించడంలో అదానీ వరల్డ్‌స్కూల్ ముందుంది అని తెలియజేశారు. విశాలమైన తరగతి గదులు, ఆహ్లాద వాతావరణంలో వ్యక్తి గత శ్రద్ధతో, నూతన సాంకేతిక విద్యతో విద్యా బోధన జరుగుతుందని తెలియజేసారు. విద్యార్థులకు నాణ్యత, మంచి పోషకాలతో కూడిన భోజనం సదుపాయం కలిపిస్తున్నారని పేర్కొన్నారు. ఇటువంటి మా పాఠశాలకు ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ అవార్డు 2024 అరుదైన గౌరవం దక్కడం మాకు అత్యంత గర్వకారణం అని తెలియజేస్తూ ఈ ఆనందంలో అత్యంత కృషి చేసిన మా అధ్యాపకసహోపాధ్యాయ బృందానికి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే విద్యార్థులకు తల్లి దండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు.




## వరద సహాయక కార్యక్రమంలో కాకర్ల

**వింజమూరు, సెప్టెంబర్4ప్రభాతవార్త:** విజయవాడలో రెండురోజుల క్రితం కురిసిన వర్షాల వలన వరదల్లో ప్రజలు విలవిలలాడిపోతున్న నేపథ్యంలో ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు పిలుపుమేరకు ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ హుటాహుటిన విజయ వాడకు వెళ్ళి విజయవాడ 7వ డివిజన్‌లో వరదసహాయక చర్యల్లో పాల్గొన్నారు. వరద బాధితులకు ఏర్పాటు చేసిన కేంద్రాలను సందర్శించి బాధితులను పరామర్శిస్తూ మెరుగైన వసతులకోసం యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ అనేక ప్రాంతాల్లో దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డితో కలసి పర్యటించారు. ఎమ్మెల్యే తన సహచర మిత్రులతో కలసి అల్లూరి పరమాత్మవీధి, బందిలదొడ్డ, చంద్ర నాగేశ్వరరావ్ నగర్‌లో పర్యటించి బాధితులకు భరోసా కల్పిస్తూ ప్రభుత్వం తప్పక ఆదుకుంటుందని భరోసా కల్పించడంతోపాటు వారికి ఆహార పొట్లాలు, మందులు, వాటర్ బాటిల్స్‌ను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆయనతోపాటు పొలిటికల్ వింగ్ మేనేజర్ మాలెపాటి చైతన్య తదితరులు పాల్గొన్నారు.



## వరదబాధితులను ఆదుకునేందుకు ముందుకు రండి

**సీతారామపురం సెప్టెంబర్ 4 ప్రభాతవార్త** ఇటీవల తుఫాన్ కారణంగా ఉధృతంగా కురిసిన వర్షాలకు విజయవాడ సిటీ పూర్తిగా మునిగి పోయిందని ఈ కారణంగా ముంపు వాసులను ప్రభుత్వం ఆదుకోవాలని ఉదయగిరి నియోజకర్గ జనసేన నాయకులు బోగినేని కాశీరావు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతు 5 వ తేది తుఫాన్ ఉందని వాతావరణ శాఖ వారు హెచ్చరికలు తెలియజేసిన సందర్భంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జగకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలుగా అధికారులను అప్రమత్తం చేయాలని వారు కోరారు. బాధితులను సురక్షిత ప్రదేశాలకు తరలించాలని అదే విధంగా వ్యాపారవేత్తలు విరాళాలు ఇచ్చి వారికి సహాయపడాల్సిందిగా కోరారు .ఇప్పటికే మంత్రులు, ఎమ్మెల్యే లు ,ముంపు వాసులకు అండగా నిలవడం ఆనందదాయకమని అన్నారు. ఉదయగిరి నియోజకవర్గ నాయకులు,కార్యకర్తలు భారీగా విరాళాలు స్వీకరించి వరదబాధితులను ఆదుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.








## ఎస్ఐలుగా పదోన్నతి పొందిన మనోహర్‌రెడ్డి, జానకిరామిరెడ్డిలకు ఘనసత్కారం

**కావలి, సెప్టెంబరు 4 ప్రభాతవార్త** కావలి బెస్ట్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులైన మనోహర్‌రెడ్డి, జానకిరామిరెడ్డిలు ఎస్ఐగా పదోన్నతి పొందారు. బుధవారం ఈ ఎస్ఐలు ఇద్దరిని బెస్ట్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సత్కరించారు. దుశ్శాలువలతో, పూలమాలలతో సత్కరించి అభినందనలు తెలిపారు. కావలి పట్టణ రామమూర్తిపేటలోని నందదీప్ సాయిస మాజ్ షిర్డీ సాయిబాబా ఆలయ ప్రాంగణంలో పదోన్నతి పొందిన మనోహర్‌రెడ్డి, జానకిరామిరెడ్డిల గొప్పతనాన్ని కొనియాడుతూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బెస్ట్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, విశ్రాంత ఎస్ఐ టి.వి.శేషయ్య, ఉపాధ్యక్షులు రమేష్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు, ఎలక్ట్రికల్ బోర్డు కొండపల్లి శ్రీనివాసులు, శ్రీను, ఎమ్మార్పీఎస్ మందా వెంకటేశ్వర్లు, ఆర్టీసి ఉద్యోగి గౌస్‌బాషా, బుజ్జి, హరీష్, కృష్ణారావు, రామమూర్తి, కృష్ణ,సచ్చిదానందం, వెంకయ్య, ఆలయ నిర్వాహకులు తంగుటూరి శివప్రసాద్, తదితరులు పాల్గొని ప్రసంగించారు. పోలీస్ వృత్తిలో వారు ఎంతగానో రాణించారని అలాంటి వారికి ఎస్ఐలుగా ప్రమోషన్ రావడం ఎంతైనా అభినందనీయమన్నారు.



## విజయవాడకు నెల్లూరు పారిశుధ్య కార్మికుల సేవలు

**నెల్లూరు కార్పొరేషన్,సెప్టెంబర్ 4,ప్రభాత వార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పుంపాలక పట్టణాభజవృద్ధి శాఖ మంత్రి డాక్టర్,పొంగూరూ నారాయణల ఆదేశాల మేరకు నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ నేతృత్వంలో విజయవాడ వరద ముంపు ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణ పనులు చేపట్టేందుకు 166 మంది పారిశుధ్య కార్మికులు,శాని టరీ ఇన్స్పెక్టర్లు,4 సచివాలయం శానిటేషన్ కార్యదర్శులు 5 మేస్త్రీలు 10 తో బుధవారం 5 బస్సులలో రవాణా అయ్యారు.స్థానిక కార్పొరేషన్ కార్యాలయం ప్రాంగణం నుంచి బస్సులను అదనపు కమిషనర్ శర్మద,ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్యలు ప్రారంభించారు.విజయవాడలో నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ నేతృత్వంలో గత రెండు రోజులుగా పారిశుధ్య నిర్వహణ పనులు ప్రణాళికాబద్ధంగా జరుగుతున్నాయి.ఇంజనీరింగ్ విభాగం నుంచి ఈ.ఈ చంద్రయ్య,డి.ఈ లు సురేష్,అనిల్ కుమార్ విజయవాడ విధుల్లో పాల్గొంటున్నారు.ఈ కార్యక్రమంలో శానిటేషన్ విభాగం అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



## సిఐని కలిసిన చేజర్ల మాజీ ఎంపిపి

**చేజర్ల సెప్టెంబర్ 4 ప్రభాతవార్త** సంగం సర్కిల్ ఇనస్పెక్టర్‌గా కె.వేమారెడ్డి ఇటీవల బాధ్యతలు స్వీకరించిన నేపధ్యంలో తెలుగుదేశం పార్టీ సీనియర్‌నాయకులు,చేజర్ల మండలం మాజీ ఎంపిపి అన్నలూరు శ్రీనివాసులునాయుడు బుధవారం సర్కిల్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్బంగా సిఐని శాలువాలతో ఘనంగా సత్కరించారు.అనంతరం చేజర్ల మండలంలో ఉన్న పలు సమస్యలపై సిఐ దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగింది.ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.



## శ్రీనేతాజీలో చిత్ర లేఖన పోటీలు



**నెల్లూరు,సెప్టెంబరు4 ప్రభాతవార్త- విద్య** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినోత్స వాన్ని పురస్కరించుకుని బుధవారం నగ రంలోని స్థానిక శ్రీనేతాజీ హైలెట్ హై స్కూల్‌లో విద్యార్థులకు చిత్ర లేఖన పోటీలను నిర్వహించారు. ముఖ్య అతిధులుగా శ్రీనేతాజీ విద్యాసంస్థల అధినేత నేతాజీ సు బ్బరెడ్డి, పాఠశాల డైరెక్టర్ డాక్టర్ సుబ్రామ్ పాల్గొని పోటీలో విజేతలైన వారికి ప్రదమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. ఈ సందర్బంగా విద్యార్థులు సప్త వర్ణాలతో చిత్రించిన డాక్టర్ సర్వేల్లి రాధాకృష్ణన్ చిత్రాలు అందరిని విశేషంగా ఆకట్టు కున్నాయి. ఈ కార్యక్రమంలో నేతాజీ ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షురాలు వేదవతి సుబ్బారెడ్డి, సీనియర్ డైరెక్టర్ నరేంద్ర రెడ్డి, డాక్టర్ అలేఖ్య, ఏఓ చెంచయ్య, ప్రధానోపాధ్యాయులు నరసింహరావు, ప్రిన్సిపాల్ సుధ, సిబ్బంది స్పందన, రమాదేవి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బాణసంచా దుకాణంలో అగ్ని ప్రమాదం ఒకరు దుర్మరణం

**నెల్లూరు క్రైం, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త** నెల్లూరు నగర శివారులోని కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డు కాలనీకి వెళ్లే మార్గంలో ఉన్న ఒక బాణసంచా దుకాణంలో బుధవారం తెల్లవారుజామున భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఒకరు దుర్మరణం పాలయ్యారు. పోలీసులతో పాటు స్థానికులు తెలిపిన సమాచారం మేరకు ఈ ప్రాంతంలో వాణి ట్రేడర్స్ పేరుతో బాణసంచా దుకాణం ఉంది. బుధవారం తెల్లవారుజామున దుఖాణంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ సమయంలో భారీ పేలుడు సంభవించినట్లు స్థానికులు తెలిఏపారు. ఈ పేలుడు శబ్ధంతో చుట్టుపక్కల ప్రాంతాల వారు ఒక్కసారిగా ఉలిక్కి పడ్డారు. ఈ ప్రమాదంలో దుకాణంలో వాచ్ మెన్‌గా పనిచేస్తున్న కల్లూరుపల్లికి చెందిన వడమూడి చంద్రయ్య (65) అనే వ్యక్తి తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మరణించాడు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం సంభవించి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. ప్రమాద విషయం తెలుసుకున్న అగ్నిమాపక శాఖ సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని మంటలను ఆపేందుకు తీవ్రంగా శ్రమించారు. నెల్లూరు ఆర్డివో మల్లోల, రూరల్ డిఎస్‌పి ఘట్టమనేని శ్రీనివాసరావు, నెల్లూరు రూరల్ సిఐ వేణులు సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు.



**ప్రమాద స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే** నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అగ్ని ప్రమాదం సంభవించిన బాణసంచా దుకాణాన్ని పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు తలెత్తకుండా పటిష్ట భద్రత చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

## కలివెలపాలెం గ్రామ సర్పంచ్ చెక్ పవర్‌ను రద్దు చేస్తూ ఉన్నతాధికారుల ఆదేశాలు

**నెల్లూరు అర్బన్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త** నిధుల దుర్వినియోగానికి సంబంధించి నెల్లూరు రూరల్ కలివెల పాలెం గ్రామ సర్పంచ్ పార్లపల్లి మధుసూదన్ రెడ్డి చెక్ పవర్‌ను మూడు నెలల పాటు రద్దు చేసారు. ఈ మేరకు జిల్లా పంచాయితీ అధికారి సుస్మిత ఆదేశాలు జారీ చేశారు. నిధుల దుర్వినియోగానికి సంబంధించి మధుసూదన్ రెడ్డి పై అనేక ఆరోపణలు రావడంతో దీనిపై ఉన్నతాధికారులు విచారణ జరిపారు. డివిజన్ పంచాయితీ అధికారి వివిధ అంశాలకు సంబంధించి ఇచ్చిన నివేదిన ఆధారంగా చెక్‌పోవెన్ను రద్దుచేస్తూ నిర్ణయం తీసుకున్నారు. పంచాయితీ నిధులను దుర్వినియోగం చేస్తున్న వారికి హెచ్చరిక జారీ చేసేలా ఉన్నతాధికారులు మంచి నిర్ణయం తీసుకున్నారు.



## వరద బాధితులకు ఆర్యవైశ్య బులియన్ మర్చంట్స్ ఆర్థిక చేయూత



**నెల్లూరు,సెప్టెంబరు4 ప్రభాతవార్త-విద్య** విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు నెల్లూరు బులియన్ మర్చంట్స్ అండ్ పాన్ బ్రోకర్స్ అసోసియేషన్ సభ్యులు ఆర్థిక చేయూతను అందించారు. వారి వంతు సహాయంగా 3లక్షల 1116 రూపాలయ నగదు చెకు ్కను బుధవారం నగరంలోని స్థానిక జాయింట్ కమిషనర్ ఆఫ్ స్టేట్‌ట్యాక్స్ అధికారి కార్యాయంలో అధికారి ఎ.రవీంద్రారెడ్డికి అందజేశారు. ఈ సందర్బంగా అసోసియేషన్ అధ్యక్షులు కొనగళ్ల శోభన్‌బాబు మాట్లాడుతు తుఫాను ప్రభావంతో రాష్ట్రంలోని గుంటూరు, విజయవాడ నగరాలు తీవ్రంగా ధ్వంసమైయ్యాయన్నారు. తమకు ఎంతో సుపరిచితమైన విజయవాడ నగరం మరీ దారుణంగా దెబ్బతినటం తమను ఎంతగానో కలచివేసిందన్నారు. విజయవాడ ప్రాంతంలో ప్రజలు నివాసాల్లోని నీరు చేరటంతో కట్టు బట్టలతో బయటకు వచ్చి నిరాశ్రయులై సాయంకోసం అలమటి స్తున్నారని తెలిపారు. వీరిని ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో తమ సభ్యు ల సహకారంతో 3లక్షల 1116 రూపాలయను సేకరించటం జరిగిందన్నారు. ఈ నగదును చెక్కురూపంలో రవీంద్రారెడ్డికి ద్వారా విజయవాడ వరదబాదితులకు అందేలాచేయటం జరుగుతుందన్నారు. జీఎస్టీ అదికారి రవీంద్రారెడ్డి మాట్లాడుతు బాధితులను ఆదుకునేందుకు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించిన అసోసియేషన్ సభ్యుల సేవలు అభినందనీయమని ప్రశంశించారు. వీరి లాగా మిగిలిన వారు కూడా బాధితులను ఆదుకునేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఆరణి ఫణీంద్ర, కోశాధికారి భోగనాథం సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులు తిరువీధి కిషోర్, సహాయ కార్యదరి ్శ చందోలు సతీష్ కుమార్, సభ్యులు ఏల్చూరు శ్రీనివాసులు, హజరత్ బాబు, సందకిషోర్, తదితరులు పాల్గ ్నారు.

## జనవాణిలో కోవూరు షుగర్ ఫ్యాక్టరీ ఉద్యోగుల సమస్యలు

### సమస్యలను ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి తెలిపిన జనసేన నేతలు



**నెలూశ్రీరు,సెపెడీఆబరు4 జుఎంభోవారటీ-విఞ్య** బుధవారం నగరంలోని స్థానిక గోమతినగర్‌లోని జనసేన పార్ీ్ట జిల్లా ప్రధాన కార్యాలయంలో జనవాణి కార్యక్రమాన్ని ఆ పార్టీ కోర్ కమిటిసభ్యులు గునుకుల కిషోర్,నూనె మల్లిఖార్జున యాదవ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ జనవాణి కార్యక్రమంలో కోవూరు షుగర్ ఫ్యాక్టరీ ఉద్యోగులు పాల్గొని వారి వారి సమస్యలను పరిష్కరించాలని జనసేన నేతలను కోరారు. ఈ సందర్బంగా ఆపార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ మాట్లాడుతు జనసేన పార్టీ మేంగళగిరి కేంద్రా కార్యాలయంలో నిర్వహించిన జనవాణిలో కోవూరు షుగర్ ఫ్యాక్టరీ ఉద్యోగులు వారి సమస్యలను తెలిపారని, అక్కడ జనసేన ఎమ్మెల్య లోకం మాధవి సూచనల మేరకు ఉద్యోగులు జనసేన జిల్లా కార్యాలయాన్ని సంప్రదించటం జరిగిందన్నారు. ఈ షుగర్ ఫ్యాక్టరీని మూసివేసి 11 సంవత్సరాలు గడుస్తున్నా అప్పటికే 40 సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తున్న 232 కన్సాలిడేటెడ్ ఎన్ఎంఆర్ ఉద్యోగులకు ఇస్తామన్న 10లక్షల పరిహారం నేటికి అందలేదన్నారు. ఫ్యాక్టరీలో 40శాతం షేర్ హోల్డర్స్ అయిన రైతులకు , ఉద్యోగులకు తాత్కాలిక వర్కర ్సకు అప్పుడే చెల్లిస్తామన్న నగదు ఇంతవరకు చెందలేదని పేర్కొన్నారు.ఈ సమస్యలను ఆయన కోవూరు ఎమ్మెల్యేల ప్రశాంతిరెడ్డికి దృష్టికి తీసుకువెళ్లారు, ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే షుగర్ ఫ్యాక్టరీ కార్మికులు, ఉద్యోగుల సమస్యపై తనకు పూర్తి అవగాహన ఉందని, ప్రస్తుతం విజయవాడలో ప్రకృతి ప్రకోపానికి అల్లాడుతున్న ప్రపజల సమస్యల పరిష్కరించటంతో ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా శ్రమిస్తునా ్నరన్ని తెలిపారని, అక్కడ సాదారణ పరిస్దిదులు రాగానే ముఖ్యమంత్రితో చర్చించి సమస్యలు పరిష్కరించుందకు కృషిచేస్తామని హామీ ఇవ్వటం జరిగిందన్నారు. అలాగే విజయవాడ ప్రజలకు సహాయ సహకారాలు అందించేందుకు ఎంవి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిలు కోటి రూపాయల నగదును అందించటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు చదలవాడరాజేష్, సుబాషిని తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ ఉద్యోగులు 200 మంది విజయవాడకి



**నెల్లూరు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త – వైద్యం** ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కే.సంతోష్ రావు ఆదేశాల మేరకు జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ వి.విజయన్ జిల్లా నుండి విజయవాడకు తుఫాన్ సహాయ కార్యక్రమాలను పాల్గొనేందుకు 200 మందిని పంపించామని తెలిపారు. బుధవారం నగరంలోని విద్యుత్ భవన్‌లో విజయన్ మాట్లాడుతూ ఉద్యోగులందరూ అక్కడ విద్యుత్‌ను పునరుద్దరించే పనులలో నిమగ్నమై ఉన్నారని తెలిపారు. మన సంస్థ చైర్మన్ జెన్ కో మేనేజింగ్ డైరెక్టర్ ఎన్‌విఎస్ చక్రధర్‌బాబు ట్రాక్టర్‌పై వెళ్లి సహాయ కార్యక్రమాలలో పాల్గొంటున్నారని అన్నారు. విజయవాడలోని అజిత్ సింగ్ నగర్ సబ్ స్టేషన్‌లోని అన్ని ఫీడర్లను విద్యుత్ పునరుద్దరించారని అలాగే మిల్క్ ప్రాజెక్టు సబ్ స్టేషన్ విద్యుత్‌ను పునరుద్దరించారని మూడు 11 కేవీ ఫీడర్స్‌ను ఛార్జ్ చేయడం జరిగిందని, అలాగే ప్రొటెక్షన్ వింగ్ వారు జక్కన్నపూడి సబ్ స్టేషన్ విద్యుత్ పునరుద్దరించారని నెల్లూరు జిల్లా విద్యుత్ సిబ్బంది పనికి విజయవాడ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రాల్లో గాని, పక్క రాష్ట్రాల్లో గాని సైక్లోన్ వచ్చినప్పుడు మన నెల్లూరు జిల్లా సిబ్బంది అక్కడికి వెళ్లి విద్యుత్ పునరుద్దరణ పనుల్లో భాగస్వాములు అవుతారన్నారు. కానీ ఎప్పుడు సైక్లోన్ వచ్చిన మన నెల్లూరు జిల్లా తరపున మొదటగా గుర్చొచ్చే పేరు టి.శ్రీధర్ కన్‌స్ట్రక్షన్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ అని తెలిపారు. ఇక్కడి నుంచి వెళ్లిన ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్స్ పరంధామయ్య, జగదీష్, సుధాకర్, డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్స్, అసిస్టెంట్ ఇంజనీర్స్ ప్రతి ఒక్క సిబ్బంది కష్టపడి పని చేస్తున్నారని ఇది మన జిల్లా గర్వించదగ్గ విషయమని విజయన్ కొనియాడారు.

## టీడీపీలోకి మారంరెడ్డి

**నెల్లూరు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త – వైద్యం** ముత్తుకూరు మండలం దొరువులపాలెం పంచా యతీకి చెందిన మారంరెడ్డి విక్రమ్‌రెడ్డి, ఇసనాక విష్ణు వర్ధన్‌రెడ్డి, సన్నారెడ్డి శ్రీనివా సులురెడ్డి, దువ్వూరు గోపాల్‌రెడ్డిలు సర్వేపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సమక్షం లో టీడీపీలో చేరారు. బుధవారం నగరంలోని వేదాయపాలెంలో ఉన్న సోమిరెడ్డి కార్యాలయం లో చంద్రమోహన్‌రెడ్డి వారికి ఆత్మీయ ఆహ్వానం పలికారు. మొదటి నుంచి కాంగ్రెస్, వైసీపీలో కొనసాగిన ఇసనాక చంద్రారెడ్డి మనుమడు విక్రమ్‌రెడ్డి టీడీపీలో చేరడం సంతోషంగా ఉందని అన్నాడు. తాత ఆశీస్సులతో టీడీపీలో చేరిన యువనేత విక్రమ్‌రెడ్డితో పాటు మిగిలిన నాయకులను మనస్పూర్తిగా అభినందిస్తున్నామన్నారు. ముత్తుకూరు మండలంలో తెలుగుదేశం పార్టీ మరింత బలమైన శక్తిగా మారుతుందని సోమిరెడ్డి తెలిపారు. సర్వేపల్లి నియోజకవర్గంలో ఇంకా చాలా మంది నాయకులు టీడీపీలో చేరుతామని ముందుకొస్తున్నారని స్థానిక నాయకత్వంతో చర్చించిన తర్వాత మంచి వారిని మాత్రమే టీడీపీలోకి స్వాగతిస్తామన్నారు.

